


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 11-01-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 119 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అరుదైన చంద్రగ్రహణం..

### 150 ఏళ్లలో తొలిసారి



*పూణే: జనవరి 31న ఏర్పడనున్న చంద్ర గ్రహణం.. ఈ ఏడాది తొలి గ్రహణం కాగా.. అది 150 ఏళ్ల తర్వాత ఏర్పడుతున్న అరుదైన చంద్ర గ్రహణం కావడం విశేషం. ఒకే నెలలో రెండు సార్లు పౌర్ణమి వస్తే దాన్ని బ్లూమూన్ అంటారు.*

*ఇలా రావడం అరుదైన విషయం. అలాంటి సందర్భంలో గ్రహణం ఏర్పడటం ఎప్పుడో గానీ జరగదు. 1866 మార్చి 31న ఇలాంటి గ్రహణం ఏర్పడగా.. మళ్లీ ఇన్నాళ్లకు ఇలాంటి చంద్ర గ్రహణం ఏర్పడనుంది.*

*జనవరి 31న గ్రహణం వేళ చంద్రుడు అరుణ వర్ణంలో కనిపించనున్నాడు. అందుకే దీన్ని సూపర్ బ్లూ బ్లడ్ మూన్ అని పిలుస్తారు. మళ్లీ ఇలాంటి గ్రహణం 2037లో సరిగ్గా జనవరి 31నే ఏర్పడనుండటం విశేషం.*

*ఈ ఏడాది ఐదు గ్రహణాలు ఏర్పడనున్నాయి. వీటిలో మూడు పాక్షిక సూర్యగ్రహణాలు ఉండగా.. మిగతా రెండు చంద్ర గ్రహణాలు. ఫిబ్రవరి 15, జూలై 13, ఆగష్టు 11 తేదీల్లో ఏర్పడే సూర్య గ్రహణాలను మన దేశం నుంచి వీక్షించలేం. కానీ జనవరి 31 ఏర్పడనున్న అత్యంత అరుదైన చంద్ర గ్రహణం ఏర్పడనుంది.*

*150 ఏళ్ల తర్వాత ఏర్పడుతున్న ఈ గ్రహణాన్ని మాత్రం కోట్లాది మంది భారతీయుల వీక్షించే వీలుంది. జనవరి 31న సాయంత్రం 6.27 నుంచి 6.31 మధ్య ఈ గ్రహణాన్ని వీక్షించవచ్చని పుణేలోని నెహ్రూ ప్లానెటోరియం డైరెక్టర్ అరవింద్ తెలిపారు.*

### ప్రజా సమస్యల పరిష్కారానికే

# జన్మభూమి



- వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టీడీపీ గెలుస్తుంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా
- పార్టీ కార్యాలయ నూతన భవనం, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

కాకినాడః రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అమలు చేయడం వలన గ్రామాలలో జరుగుతున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమాలలో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా కాకినాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత ఎనినకల్లో ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేయడం వలన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందాయని, ప్రజలు జన్మభూమి - మా ఊరులో మంత్రులు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలకడమే కాకుండా కృతజ్ఞతలు చెప్పే పరిస్థితిలో వున్నారని, అర్హులైన పేదలకు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, పింఛన్లు, అన్ని రకాల పథకాలు అమలు చేయడంలో పూర్తి స్థాయిలో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. 2019 నాటికి రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో వుండాలన్నదే తన ఆశయమని అదే లక్ష్యంగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో సముద్రం, సాగునీరు, పోర్టు, టూరిజం వంటి ప్రకృతి సిద్ధమైన సంపద వుందని భారతదేశంలో ఎక్కడా లేని సుందరవంతమైన ప్రదేశాలు తూర్పుగోదావరి జిల్లాలో వున్నాయని, ఈ ప్రాంత ప్రజలు కష్టపడి పని

తరువాయి 2లో




## సామర్థ్యంతో పాటు సవాళ్లూ..

### భారత్ వృద్ధి రేటు బాగుంది
### ఈ ఏడాది 7.3శాతం నమోదు
### ప్రపంచబ్యాంకు వెల్లడి

వాషింగ్టన్: అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే భారత్ ఈ ఏడాది మంచి వృద్ధి రేటు సాధించే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు అభిప్రాయపడింది. ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సంస్కరణల నేపథ్యంలో భారత్‌కు అపూర్వమైన వృద్ధి సాధించే సామర్థ్యం ఉందని, 2018లో సుమారు 7.3శాతం వృద్ధిరేటు సాధిస్తుందని, తర్వాత రెండేళ్లలో 7.5శాతం వృద్ధి రేటు సాధించే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు గురువారం విడుదల చేసిన 2018 గ్లోబల్ ఎకనమిక్స్‌లో వెల్లడించింది. గత ఏడాది నోట్ల రద్దు, జీఎస్టీ అమలు జరిగినప్పటికీ భారత్‌లో వృద్ధిరేటు 6.7శాతంగా ఉందని పేర్కొంది. రానున్న పదేళ్లలో ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే భారత్ అధిక వృద్ధి రేటు నమోదు చేస్తుందని, కాబట్టి స్వల్ప వ్యవధిపై కాకుండా దీర్ఘకాల ఫలితాల గురించి చూస్తున్నామని, గొప్ప వృద్ధిని సాధించే

తరువాయి 2లో

## నీటి విలువ తెలిసిన వ్యక్తి వైఎస్సార్

- వైఎస్సార్ బతికుంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది
- రాజ్యసభ సభ్యుడు కేవీపీ
- మగాళ్లయితే ప్రాజెక్ట్ పూర్తి చేయండి
- పీసీసీ అధ్యక్షుడు రఘువీరా



పోలవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రతికుంటే పోలవరం ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని, దాని ఫలాలు కూడా ప్రజలకు అందేవని కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అన్నారు. పోలవరంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ నీటి విలువ తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం ఆంధ్ర రాష్ట్రానికి దురదృష్టమని వ్యాఖ్యానించారు.

**ప్రజల జీవితాలతో ఆడుకోవద్దు: రఘువీరా**

ధర్నాలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. తమది పనికిమాలిన పాదయాత్ర అయితే పుణ్యాత్ములు పోలవరం ప్రాజెక్టును పూర్తి

తరువాయి 2లో

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు





హైదరాబాద్: సంక్రాంతి సెలవుల దృష్ట్యా 132 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు సికింద్రాబాద్ సీపీఆర్వో తెలిపారు. రద్దీకి అనుగుణంగా టికెట్ కౌంటర్లు పెంచామని చెప్పారు. సికింద్రాబాద్, తిరుపతి, కాచిగూడ నుంచి ఎక్కువ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. 11, 12, 13 తేదీల్లో రెగ్యులర్ రైళ్లలో రిజర్వేషన్స్ పూర్తయ్యాయని సీపీఆర్వో తెలిపారు. వెయిటింగ్ లిస్ట్ దృష్ట్యా అదనపు బోగీలు ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రద్దీని బట్టి సాధారణ రైళ్లను నడుపుతామన్నారు.

## సిక్కుల ఊచకోతపై కొత్త సిట్!

న్యూఢిల్లీ : సిక్కుల ఊచకోత కేసులో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. 1984లో జరిగిన ఈ హత్యాకాండపై కొత్తగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ సిట్‌లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు ఉంటారని తెలుస్తోంది. మూడు దశాబ్దాల అనంతరం సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టిస్తోంది. రిటైర్డ్ హైకోర్టు జడ్జి చేత మరోసారి దర్యాప్తు చేయించబోతోంది. 186 సిక్కులపై హత్యాకాండ కేసుల్లో తిరిగి దర్యాప్తు జరుగుతుంది. గతంలో ఈ కేసులపై దర్యాప్తు చేసిన సిట్ సక్రమంగా వ్యవహరించలేదని సుప్రీంకోర్టు ఆరోపించింది. సక్రమమైన దర్యాప్తు జరపకుండానే ఈ 186 కేసులను ముగించిందని పేర్కొంది. దేశ రాజధానిలో వందలాది మంది సిక్కులు అన్యాయంగా బలైపోయారని, దీనికి కనీసం ఒక్కరినైనా శిక్షించలేదని అకాలీదళ్ నేత మంజీత్ సింగ్ అన్నారు. జగదీష్ టైట్లర్ వంటి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆప్ నేత జర్నయిల్ సింగ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతించారు. ఢిల్లీ రోడ్లపై వేలాది మంది మరణించినా, బాధ్యులను శిక్షించలేదని ఆరోపించారు. దీనివల్ల భారతదేశ న్యాయ వ్యవస్థపై మచ్చ పడుతుందన్నారు. నేరస్థులకు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## స్కీయింగ్‌లో భారత్‌కు తొలి పతకం



*దిల్లీ: అంతర్జాతీయ వేదికపై భారత్ మరోసారి సత్తా చాటింది. స్కీయింగ్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించి చరిత్ర సృష్టించింది హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలికి చెందిన 21 ఏళ్ల ఆంచల్ ఠాకూర్. టర్కీలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డీ స్కీ (ఎఫ్ఐఎస్) ఆధ్వర్యంలో ఆల్పైన్ ఎజ్డర్ 3200 కప్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో భాగంగా స్లాలోమ్ రేస్ కేటగిరీలో పాల్గొన్న ఆంచల్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. భారత్ పతకం సాధించడం ఇదే తొలిసారి.*

వార్త 8వ పేజీలో




## ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట

### రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నంః రాష్ట్ర విభజన వల్ల సుమారు రూ. 17 వేల కోట్ల లోటు బడ్జెట్ సమస్యను ప్రభుత్వం ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలను పెద్ద ఎత్తున ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మావూరు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను తమ ప్రభుత్వం ఒక పవిత్ర గ్రంధంలా భావిస్తూ ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల పెంపు, రైతు రుణ మాఫీ, డ్వాక్రా సంఘాలకు పెట్టుబడి నిధి తదితర హామీలను అమలు చేయడమే కాకుండా, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు. జన్మభూమి - మావూరు కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటే ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఒక్క రెడ్డిపల్లి గ్రామంలోనే పలు సంక్షేమ పథకాలతోపాటు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులతో మంజూరు చేయడం జరిగిందన్నారు. పద్మనాభం - రెడ్డిపల్లి రోడ్డును రూ. 300 కోట్లతో మంజూరు చేశామన్నారు. రూ. 5 కోట్లతో పద్మనాభ

తరువాయి 2లో

# ప్రజల వద్దకే ప్రభుత్వం

**అర్హులందరికీ రేషన్ కార్డులు , ఇల్లు మంజూరుకు చర్యలు చేపట్టాం**

**అధికారులు ప్రజ సమస్యలు తెలుసుకునేందుకు జన్మ భూమి -మా ఊరు కార్యక్రమం**

**జన్మ భూమి -మా ఊరు కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**





కంచరపాలెం : ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు వెళ్ళి నేరుగా వారిసమస్యలు తెలుసుకుని వాటిపరిష్కరా దిశగా చర్యలు తీసుకొనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మ భూమి -మా ఊరు కార్యక్రమం చెప్పటం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. ఈమేరకు గ్రేటర్ విశాఖ 40 వ వార్డు పరిధి జ్యోతి నగర్ జివిఎంసి వార్డు కార్యలయంలో 40 , 41 వ వార్డు లకు సంబందించి బుదవారం మధ్యాహ్నం నిర్వహించిన జన్మ భూమి -మా ఊరు కార్యక్రమంలో పాల్గున్న ఆయన ముందుగా స్థానిక ప్రజలచే ప్రతజ్ఞ చేయించారు . అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గర్భిణి స్త్రీ లకు సీమంతం నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ వితంతులైన మహిళలకు ఆర్థిక సహాయం అందించే విదంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ .ఎఫ్ .డి .ఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు . అందుకు లబ్ధి ధారులైన మహిళలు స్థానిక మీ సేవ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు . 1 .4 .2013 ముందు భర్త చని పోయినట్లయితే ఈపథకం కింద 5 వేలరూపాయలు ఇవ్వడం జరుగుతుందని . 1 .4 .2013 నుండి 31 .12 .2014 మధ్యలో భర్త మరణిస్తే 10 రూపాయలు , 1 .1 .2015 నుండి ఈమధ్య కాలంలో భర్త మరణిస్తే 20 వేల రూపాయలు బార్య బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందన్నారు . అదే విదంగా జన్మ భూమి -మా ఊరు కార్యక్రమంలో పెన్షన్ గురించి ధరఖాస్తు చేసుకున్న వారికి సంబందించి 40 వ వార్డు లో 65 మందికి , 41 వ వార్డు లో 74 మందికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు . అలాగే అందరి కి ఇల్లు నిర్మించి ఇచేవిధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని గుర్తు చేసిన ఆయన 2022 సంవత్సరం లోపు పేద వారికి పక్క ఇల్లు నిర్మించి ఇచేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు . కార్యక్రమంలో ఎ .డి.సి జంద్డల్ మూర్తి , జివిఎంసి జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణ మూర్తి ,అర్బన్ -1 సి.డి.పి.ఒ బి .పద్మవతి , సహయక వైద్యాధి కారి మురళీ మోహన్ , టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాష్ , టిడిపి ,బిజెపి 40 వార్డు అద్యక్షులు జాకీరుద్దిన్ , కాళ్ళ ఆదిబాబు , 41 వ వార్డు టిడిపి వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాధ్ , వార్డు నాయకులు కార్తీక్ (కుట్ట) అజయ్ బాబు , స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .



భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యా నాయుడుకి రేణిగుంట ఎయిర్పోర్ట్ లో పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికిన పరిశ్రమల శాఖా మంత్రివర్యులు అమరనాథ రెడ్డి.

## బీమిలి లో ఫుడ్ కార్పొరేషన్ అదికారి తనిఖీలు



భీమిలి: బీమిలి లొ ఫుడ్ కార్పొరేషన్ అదికారి ఎల్.బి. వెంకటరావు చౌకదారి దుకాణాలను తనికీ చేసారు.డిపో నెంబర్లు 2,9,18,ల లో తనిఖీలు నిర్వహించారు.సంక్రాంతికి ఇస్తున్న చంద్రన్న కానుకలలో నాణ్యమైన సరుకులు వస్తున్నాయో లేదో పరిశిలించారు.వేలిముద్రలు పడనివారికి కూడా చంద్రన్న కానుకలు ఇవ్వాలని అదేశించారు.

## అన్నూర్ ప్లే స్కూల్ లో ముగ్గుల పోటీలు



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 40 వ వార్డు పరిది పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్ లో బుదవారం ఉదయం సంక్రాంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. వేడుకలకు సంబందించి పాఠశాల ఆవరణలో చిన్నారులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులతో అలరించారు. అనంతరం నిర్వహించిన ఆటలపోటీల్లో గెలు పొందిన చిన్నారులకు బహుమతుల ప్రధానం చేసారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్.ఫరీద్ పర్యావేక్షించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్స్ పల్ సహరత్ బీబీ , ఉపాధ్యాయులు రజియా , రుబినా , చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే జైలుకే



అచ్యుతాపురం: రానున్న సంక్రాంతి సంభరాల్లో కోడి పందాలు, గుల్లాట బల్లలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ డి.దీనబంధు అన్నారు. మంగళవారం రాత్రి గొర్ల దర్మవరం గ్రామ ప్రజలతో ఆయన సమావేసమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అసాంగిక కార్యక్రమాలు, కోడి పందాలు, గుల్లాట బల్లలు, మరేయితర జూదపరమైన ఆటలు, కార్యమ్రాలు నిర్వహిస్తే మారిపై కఠిన చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ఐ మళ్ళేశ్వరరావు, సర్పంచ్ గొర్లె లోవకుమారి రామజోగి, సోము నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## -జె.సి. సృజన




గాజువాక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సి.సృజన స్పష్టం చేసారు. బుధవారం మధ్యాహ్నం 47వ వార్డు కొత్త నక్కవాని పాలెం ప్రధాన రహదారి కూడలి వద్ద జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ జె.సి.సృజన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం ప్రజలు అధికారుల వద్దకు వెళ్ళి ఫిర్యాదు చేస్తే ఆ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 1100 కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని అన్నారు. కాల్ సెంటర్‌కు ప్రజలు తమ సమస్యలపై కాల్ చేస్తే సత్వరమే ఆ సమస్యలను పరిష్కారం చేసేదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని, దీంతో ప్రజల వద్దకే పాలన వస్తుందన్నారు. అలాగే ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉన్న ప్రతీ 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను నియమించి తద్వారా ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజలకు మరింత చేరువ చేయనున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఈ సాధికారమిత్రలు పని చేస్తారని ప్రజా సమస్యలను నేరుగా ప్రభుత్వానికి చేరవేసి తద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో సాధికారమిత్రలు ముఖ్య భూమిక పోషించనున్నారన్నారు.

జిల్లాలో 26వేల క్రొత్త రేషన్ కార్డులతో పాటు 27వేల క్రొత్త ఫించన్లు మంజూరయ్యాయన్నారు. మరో ఆరు నెలల్లో శతశాతం యాక్షన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ప్రభుత్వవిప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ పనిచేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉడా వీసీ భసంత్‌కుమార్, నోడల్ అధికారి జీవీఎంసీ ఎడీసీ(ఫైనాన్స్) వర్మ, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి హేమంత్, జెడ్పీ ఎస్ రమణమూర్తి, అర్భన్ తాహశీల్ధార్ నాగభూషణం, గాజువాక సిఐ ఇమ్మాన్యువల్‌రాజు, ఏపీడీ చిట్టిబాబు, వార్డు సీఓ శ్రీనివాస్, పలు విభాగాల అధికారులతో పాటు వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు అండిబోయిన వంశీకిషోర్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## నీటి విలువ తెలిసిన వ్యక్తి వైఎస్సార్

చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టు కోసం అన్ని అనుమతులు తీసుకువస్తే టీడీపీ, బీజేపీలు మా కల అనడం హాస్యాస్పదమన్నారు. మూడున్నర ఏళ్లలో గోదావరి ఇసుక మొత్తం దోచేశారని.. మరో ఏడాదిన్నర కాలంలో ఇసుకను పుస్తకంలో చూడవలసిన పరిస్థితి వస్తుందన్నారు.

పోలవరం వచ్చి ఒక శంకుస్థాపన, ఒక భూమి పూజ మాత్రమే చేస్తున్నారని.. కోట్లు ఖర్చు తప్పా ఏమీ జరగటం లేదన్నారు. 2013 భూసేకరణ చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, బీజేపీ, టీడీపీలు ప్రాజెక్ట్ పేరుతో ప్రజలు జీవితాలతో అడుకోవద్దని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేసే 2019 ఎన్నికలకు వెళ్లాలని.. లేదంటే ప్రజలు తన్నుతారని రఘువీరా వ్యాఖ్యానించారు. తమకు గొప్పలు వద్దని.. మగాళు అయితే ప్రాజెక్ట్ పూర్తి చేయండని ఆయన సవాల్ విసిరారు.

## సామర్థ్యంతో పాటు సవాళ్లూ..

సామర్థ్యం భారత్‌కు ఉందని ప్రపంచ బ్యాంకు అభివృద్ధి అవకాశాల విభాగం డైరెక్టర్ అయేహాన్ కోస్ తెలిపారు.

చైనాతో పోలిస్తే భారత్ వృద్ధి రేటు వేగంగా ఉంటుందని అన్నారు. గత మూడేళ్లలో భారత్ వృద్ధి చాలా ఆరోగ్యకరంగా ఉందని పేర్కొన్నారు. 2017లో చైనా 6.8శాతం వృద్ధి సాధించింది. ఇది భారత్ కంటే 0.1శాతం ఎక్కువ. 2018లో చైనాలో 6.4శాతం రేటు నమోదు కాగా, తర్వాత రెండేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా తగ్గి 6.3, 6.2 శాతాలకు పరిమితం కానుందని అభిప్రాయపడ్డారు. ఉత్పాదక విషయంలో భారత్‌కు మంచి సామర్థ్యం ఉందని తెలిపారు. కార్మిక్, విద్య, ఆరోగ్యం విషయాల్లో సంస్కరణలు, పెట్టుబడులకు అవకాశాలు తదితర అంశాలు భారత్ సామర్థ్యాన్ని పెంచుతున్నాయని అన్నారు. పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌లో సామర్థ్యంతో పాటు సవాళ్లు కూడా ఉన్నాయని, అయితే ప్రభుత్వానికి ఈ సవాళ్లపై అవగాహన ఉందని, వాటిని పరిష్కరించడానికి సాధ్యమైనంత ఎక్కువగా కృషి చేస్తోందని ప్రపంచబ్యాంకు అధికారి తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట

స్వామి దేవాలయ ఘాట్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రూ. 1.60 కోట్లతో తాగునీటి పథకాన్ని పూర్తి చేశామన్నారు. 106 ఎన్‌టిఆర్ గృహాలను మంజూరు చేశామని, వాటిలో 50 నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా రూ. 67 లక్షలతో పలు పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. 576 మరుగుదొడ్లు, 398 మందికి పింఛన్లు, రూ. 6 కోట్ల 69 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేశామన్నారు. ఒక్క రెడ్డిపల్లి గ్రామంలోనే ఇంత పెద్ద ఎత్తున పలు పథకాలు అమలు చేస్తుంటే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా మరెన్నో కోట్ల విలువ చేసే పథకాలు అమలు చేస్తున్నామో ప్రజలు గుర్తించాలన్నారు. అర్హులు అందరికీ పింఛన్లు, రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్య లేని సంక్షేమ సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులకు ట్రాక్టర్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, పింఛన్లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.

డిజిటల్ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం

పద్మనాభం మండలం కృష్ణాపురం, కె.కొవ్వాడ, గంధవరం గ్రామాల్లో నిర్మించిన డిజిటల్ అంగన్‌వాడీ కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఒక్కొక్కటి రూ. 10 లక్షలతో నిర్మించిన ఈ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక్కొక్క కేంద్రంలో తానా ఆర్థిక సహాయంతో రూ. 1.80 లక్షల విలువ చేసే డిజిటల్ టీచింగ్ ఎయిడ్స్‌ను ఏర్పాటు చేశారు. మంత్రి ఈ కేంద్రాలను ప్రారంభించి డిజిటల్ టీచింగ్ ఎయిడ్స్ పని తీరును పరిశీలించారు.

ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం, తానా అధ్యక్షుడు పైలా ప్రసాద్ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌తోపాటు జడ్‌పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు ప్రజలకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జన్మభూమి - మావూరు కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి వై.వి. అనురాధ, డిఆర్‌డిఎ పీడీ సత్యసాయి శ్రీనివాస్, ఎంపీపీ వై.కృష్ణవేణి, జడ్‌పిటిసి సరగడ అప్పారావు, సర్పంచ్ పైడిరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



చేసే మనస్తత్వంతో వున్నారని, అలాగే శాంతి, సోదర భావం కలిగి ప్రజలకు సేవ చేసే మనస్తత్వంతో వున్నారన్నారు. జన్మభూమి కార్యక్రమాలు గ్రామ సభలకే పరిమితమై వుండేవని, 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రభుత్వం చేపట్టిన పనులు ప్రజలకు వివరించడంతో పాటు ఆయా గ్రామ సభలలో ప్రజలు, ప్రజాప్రతినిదులు కూర్చొని వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించుకుని కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో వుండాలని, వారు చేపట్టే పనులకు మెచ్చుకునేలా మంచి ప్రవర్తనతో ప్రజలకు సేవలందించాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యమ్రాలు ప్రజలకు అందేలా కృషిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలు పరిష్కరించేలా ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని వాటి అమలు కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదురైనప్పటికీ సమర్థవంతంగా వాటిని ఎదుర్కొని ప్రజలకు అన్ని స్థాయిలలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కిమిడి కళావెంకటరావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం, గూడా చైర్మన్ గన్ని కృష్ణ జిల్లా శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యదర్శనం యాత్ర బస్సు ప్రారంభం




దైవచింతన కలిగిన నిరుపేద భక్తులు ప్రముఖ దేవాలయాలను సందర్శించేందుకు దివ్యదర్శనం పేరుతో సుమారు 200 మంది యాత్రికులతో కూడిన 5 బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

# పెదపాడు గ్రామంలో జిల్లా పోలీసుల సద్భావన యాత్ర

విశాఖపట్నం: జిల్లా పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బుధవారం జి.కె.వీధి మండలం, దేవరాపల్లి పంచాయితీ పెదపాడు గ్రామంలో సద్భావన యాత్రను జిల్లా పోలీసులు మరియు రెవెన్యూ యంత్రాంగం సమిష్టిగా నిర్వహించారు. దీనికి విశాఖపట్నం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్‌శర్మ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, రవి పట్టాన శెట్టి, కె.బాలకృష్ణ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ఎస్‌పి స్థాయిలో ఈ గ్రామాన్ని సందర్శించడం ఇదే మొదటిసారి. ఈ గ్రామం జికెవీధి మండల కేంద్రానికి 15 కి.మీ., దూరంలో ఎత్తైన కొండల మధ్య మారుమూల గిరిజన కుగ్రామం, రోడ్డు సౌకర్యం లేదు. ఈ గ్రామం మావోయిస్టులకు పెట్టని కోట, మావోయిస్టు నాయకుడు ఎదురుకాల్పులలో చనిపోయిన జాంబ్రి, పెదపాడు దరి నివాసి. ఈ కార్యక్రమానికి గిరిజన యువతీ యువకులు, పెద్దలు మొత్తం



25 గ్రామాల నుంచి 600 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు, రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పెదపాడు, కుంకుంపూడి, గ్రామాల యువతకు వాలీబాల్ కిట్‌లను అందజేశారు.

ఈ సభలో జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇంతమంది గిరిజనులు హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ నేరుగా తెలియజేసుకోవడం వాటిని కలెక్టర్ వెనువెంటనే పరిష్కరించడం చాలా ఆనందంగా వుందని అన్నారు.

ఈ కార్యరకమం మొత్తాన్ని ఇంతటి విజయవంతం చేయడానికి అనిల్ పులిపాటి, వి.నారాయణరావు, సబ్ డివిజన్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



చినవాల్తేరులో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్, పీతల మూర్తి, ఆనంద్, సీనియర్ కార్యకర్త ఎస్.కె.అలీ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే స్థాపించబడి నిర్మాణ రంగారలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్ (నేక్) ద్వారా జివియంసి పరిధిలో వున్న నిరుద్యోగ యువతకు ఈ దిగువ రంగాలలో 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నది. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 10వతరగతి పాస్, జనరల్ సూపర్‌వైజర్ ఇంటర్ పాస్, ప్లంబింగ్ శానిటేషన్, ఐటిఐ పాస్, 10వతరగతి పాస్/ఫెయిల్ 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు తెల్ల రేషన్‌కార్డు కలిగి, జివియంసి పరిధిలో నివసిస్తూ ఉండాలి. 3 నెలల పాటు జిల్లా పరిషత్ వద్ద గల నేక్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలంలో అభ్యర్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడును.

శిక్షణానంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన సర్టిఫికెట్ అందించడంతో పాటు ఉపాధి కల్పించబడును. పూర్తి వివరముల కొరకు ఫోన్ నెం.8500 502395, 81068 02395, 8309059974 నెంబర్లను సంప్రదించ వచ్చునన్నారు. ఆసక్తి కల వారు వెంటనే నేక్ సెంటర్‌ను సంప్రదించవలె నని అసిస్టెంట్ డైరక్టర్ వివిఎస్ఎస్.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫిబ్రవరి 4న విశాఖలో నాద శక్తి రాగ సాగర కార్యక్రమం

## హాజరుకానున్న దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

విశాఖపట్నం : నాద చికిత్స కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 4వ తేదీన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మైసూర్ అవథూత దత్తపీఠ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజి 'నాద శక్తి రాగ సాగర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అవధూత దత్తపీఠం (మైసూరు) అఖిలభాతర సేవాసంఘం వ్యవస్థాక అద్యక్షులు నారాయణ రావు, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞానబోధ ట్రస్ట్ నిర్వాహకులు ఎం.ఎస్.ఆర్.కె మూర్తి, ఎం.అంజనేయ రాజు, ట్రస్ట్ నిర్వాహకులు ఎం.వి.ఆర్.వి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రాచీన నాద చికిత్స విధానంలో రాగ రాగిణీ విద్య తెలిసిర వారిలో శ్రీ స్వామీజీ ఒకరన్నారు. తన గంభీరమైన స్వరంతో శ్రీ స్వామీజీ భజనలు పాడి శ్రోతలను మైమరపింపచేసి వారి బాధలను ఉపశమింపచేస్తారన్నారు. తద్వారా వారి శారీరక, మానసిక అనారోగ్యాలను రూపుమాపడం జరుగుతోందన్నారు. దేశంలోని అనేక వైద్యశాలలు(హిస్పిటల్స్) శ్రీ స్వామివారి సంగీతాన్ని చికిత్సలో భాగంగా వినియోగిం చడం జరుగుతోందన్నారు. నాద చికిత్సలో భాగంగా ఫిబ్రవరి 4వ తేదీన సాయంత్రం 4.30 గంటల నుంచి ఉక్కునగరంలో నిర్వహించడం జరుగు తోందన్నారు. విశాఖ వాసులకు ఇది మంచి అవకాశమని, దీనిలో పాల్గొని తరించా లని కోరారు. పూర్తిసమాచారం, ఉచిత ప్రవేశ పాస్‌ల కోసం 8328008448 నంబరులో సంప్రదించాలని సూచించారు. నూతన సంవత్సరంలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ తన తొలి కచేరీని చేయడానికి విశాఖ నగరాన్ని ఎంచుకోవడం మన అదృష్టమన్నారు. ఇటువంటి అరుదైన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సి.పి రామారావు, డాక్టర్ భాగ్యారావు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



**ప్రకృతి శాంతికై ఫిబ్రవరి 3న బీచ్‌రోడ్డులో శ్రీహనుమాన్ చాలీసా...**

ప్రకృతి శాంతిని కాంక్షిస్తూ ఫిబ్రవరి 3వ తేదీన ఆర్.కె బీచ్‌వద్ద లక్ష మంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తున్నట్లు శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞానబోధ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయం ఎదురుగా సముద్ర తీరంలో ఈ బృహత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం మైసూర్ అవథూత దత్తపీఠ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. లక్షమంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. నగర ప్రజలు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని చరితార్థులు కావాలని నిర్వాహకులు కోరారు.

# 5వ విడత జన్మభూమి మన ఊరు

విశాఖపట్నం : 37 వార్డ్ పరిధి లో గల బాపూజీనగర్ గ్రామం కమ్యూనిటీ హాల్ లో జన్మభూమి మన ఊరు 5 వ విడత 9 వ రోజు జరిగినది .ఈ కార్యక్రమం నకు 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జన్మ భూమి కమిటీ సభ్యులు ఐయిన గంకల అప్పారావు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమం లో ముందు గా ప్రజలతో జన్మ భూమి ప్రతిజ్ఞ చేయించారు .అనంతరం టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని వినిపించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ -పేదరికం పై గెలుపు విషయమై ప్రశంసించారు .ప్రతి కుటుంభం ఆదాయం పది వేలు -ప్రతి ఊరు సిరిసంపదలు నిలయం కావాలని ప్రతి ఇంటినుండి చదువు కున్న మహిళలకు కంప్యూటర్ ట్రేనింగ్ లు ఇచ్చి ఉపాధి కాలిస్తున్నారని చదువు లేని మహిళలకు హౌస్ కీపింగ్ , బ్యూటీ పార్లర్ మరియు సెల్ఫ్ ఎంపోల్యేమెంట్ ట్రైనింగ్ లు మహిళా సంఘాల ద్వారా ఇపిస్తున్నారని తెలియజేసారు .2022 నాటి కి అభివృద్ధి చెందిన రాష్ట్ర లలో ఆంధ్ర ప్రదేశ్ ఉండాలని ,అలాగే 2019 నాటి కి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగు తాగు కి ఇబందికలగకుండా చేయటానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ని కొనియాడారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పెందుర్తి : భార్య హత్యను కేసులో 80 రోజులు జైల్లో ఉండి ... ఇటీవల బైయిల్ పై విడుదలైన మునస మహాలక్ష్మిఅనే వ్యక్తి పోలీస్ స్టేషన్ ఎదుట కిరోసిన్ పోసుకోని ఆత్మహత్మ ప్రయత్నం చేసాడు. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట బుదవారం ఉదయం జరిగింది.



పెందుర్తి ప్రాంతానికి చెందిన మునస మహాలక్ష్మి అనే సెక్యూరిటి గార్డు తన భార్య మునస రాజేశ్వరీ తన ఇద్దరు పిల్లలతో పాత పెందుర్తి లో నివాసం ఉంటున్నాడు. అక్టోబరు 13 వ తేదిన తన భార్య రాజేశ్వరీతో మహాలక్ష్మి గొడవ పడటంతో రాజేశ్వరిని భర్త క్రికేట్ బ్యాట్‌తో తలపై కొట్టి చంపేసాడు. ఆ తరువాత పెందుర్తి పోలీసులు మహాలక్ష్మిని కోర్టులో హజరు పర్చడం ... ఆయన 80 తరువాత బైయిల్ పై విడుదలై వచ్చాడు. ఈ విసయం తెలుసుకున్న ఆయన ఇద్దరు పిల్లలు తండ్రి వద్దకు వేళ్లే సరికి తండ్రి మహాలక్ష్మి కోసంతో ఊగి పోయి పిల్లలను కొట్టి గాయ పరిచినట్లు పిల్లలు ఇద్దరు పెందుర్తి పోలీసు స్టేషన్లో నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేయడం ... ఆస్తిలో వాట ఇవ్వలని తండ్రిపై పిల్లలు పిల్లలు బందువులు డిమండ్ చేస్తు న్నారు.

ఈ తరుణంలో పిల్లలు, అత్తింటి వారి నుంచి వేదింపులు అదికమవ్వడంతో మునస మహాలక్ష్మి బుదవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట వంటిపై కిరోసిన్ పోసుకోని ఆత్మహత్య ప్రయత్నం చేసాడు. ఈ విషయం గుర్తించిన స్దానికులు మహాలక్ష్మిని చికిత్స కోసం విశాఖ పట్నంలో ఉన్నా కె.జి.హెచ్‌కు 108 లో తరలించారు. పెందుర్తి సి.ఐ జె. మురళి కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

## రాబోవు ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని

# ప్రజలను కోరిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



సభలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

సబ్బవరం: రాబోవు ఎన్నికల్లో ఓటుతో టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యన్నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆర్ఆర్ కాంప్లెక్స్ ఆవరణలో అధీప్‌రాజ్ ఆధ్వర్యంలో రచ్చబండ పల్లె నిద్ర కార్యక్రమం జరిగింది. కొటాన రాము అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ సీనియర్ నేత పాల్గొని మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టీడీపీకి తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో పెదబాబు చినబాబులు ఆగడాలకు అంతులేదని, ఎన్టీఆర్ కమిటీ ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నదని ఆరోపించారు. చంద్రబాబు ప్రజా సమస్యలను విస్మరించారన్నారు.

తమ పార్టీ వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి రచ్చబండ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిందన్నారు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపాయల నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర ప్రారంభించారని, ప్రజల సమస్యలు తెలుసుకుని రాజన్నరాజ్యం తీసు కొస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. జెర్రిపోతుల పాలెంలో దళిత మహిళపై దారుణంగా టీడీపీ వారు వ్యవహరించారని వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైసీపీ అధికారంలోకి వస్తే నవరత్న పథకాలను అమలు చేస్తుందని, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజులు లేకుండా డాక్టర్, ఇంజనీరింగ్ చదువులను చదివిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్, కల్యాణి, తుంపాల అప్పారావు, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కొటాన రాము, వనం అచ్చిం నాయుడు, పైలా శ్రీనివాసరావు, మోపాడ అప్పారావు, కొటాన కోటయ్య, కొటాన వెంకటరమణ, పి.సత్యన్నారాయణ రాజు, వడ్డాది అప్పలరాజు, బోకం రాము నాయుడు, సబ్బవరపు సత్యన్నారాయణ, ఎస్.నాగభూషణం, ఎల్.కేశవరావు, పర వాడ రమణ, టి.శేఖర్, వైసీపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది


## నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్ రెడ్డి

విశాఖపట్నం : సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నగర కాంగ్రెస్ కార్యదర్శి కె.గోపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా 31వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు బుధవారం వార్డు కార్యాలయం వద్ద బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో నేటి తరం వారు నాటి సంస్కృతి సంప్రదాయాలను మరిచి పోకూడదని ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ ఏడాది కూడా కొనసాగించామన్నారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వేదికగా ఈ కార్య క్రమాలు చేయడం ప్రజలతో మమేకం కావాలనే దృక్పథంతో చేపట్టామని తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.



గత ఐదు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక సమస్యలను కూడా అధికారుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తుండడంతో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని అన్నారు. పోటీలో ప్రథమ విజేత చిన్నికి రూ. 516, ద్వితీయ విజేత ఎం పార్వతికి రూ. 316, తృతీయ విజేత బిజాన్‌బేబీకి రూ. 116 బహుమతి గా అందజేయడంతో పాటు 25 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు రమణమ్మ, మధుర, మున్ని, లక్ష్మి, బోయిన గీత, తదితర వార్డు కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల పోస్టల్ విడుదల



అనకాపల్లి : పట్టణంలో పేరుగాంచిన, వేల్పులవీధి, శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవం ఈనెల 20 తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవ పోస్టర్‌ను స్దానిక ఎమ్మెల్యే పీలా చేతులు మీదుగా, ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొద్దపు ప్రసాద్, మద్దాల కాంతారావు, రామా రావు, దేముళ్లు, గొర్లి శేఖర్, వాకాడ కోటి, తదితరులు పాల్గొన్నారు.


ప్రసార భారతి

(భారతదేశపు ప్రభుత్వ రంగ ప్రసార సంస్థ)

సివిల్ కన్‌స్ట్రక్షన్ వింగ్ : ఆల్ ఇండియా రేడియో

ఇ-టెండర్ల ఆహ్వాన పత్రికా ప్రకటన

**భారత రాష్ట్రపతి తరపున ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్), సివిల్ కన్‌స్ట్రక్షన్ వింగ్, ఆల్ ఇండియా రేడియో, చెన్నై (ఫోన్ నెం. 044-22301049) వారు ఆమోదిత మరియు సిపిడబ్ల్యూడి యొక్క అర్హత గల కాంట్రాక్టర్లు మరియు బిఎస్ఎన్ఎల్, ఎమ్ఇఎస్, రైల్వేలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు తపాలా మరియు రాష్ట్ర పిడబ్ల్యూడి విభాగముల సముచిత జాబితాలోని వారి నుంచి క్రింది పని కొరకు 25.01.2018న 15.00 గం.ల వరకు ఆన్‌లైను మిశ్రమ ఐటం రేటు టెండర్లు కోరుచున్నారు.**

**ఎన్ఐటి నెం.:**

**01/ఎస్ఇ(సి)58/ఇఇ(సి)సిసిడబ్ల్యూ/ఎయిర్/సిహెచ్ఎన్/2017-18**

**పనిపేరు:** నెల్లూరు వద్ద ఎఐఆర్‌కై 10 కిలోవాట్ ఎఫ్ఎమ్ ట్రాన్స్‌మీటర్ కొరకు స్టూడియో మరియు కార్యాలయ భవనపు నిర్మాణం

**అంచనా విలువ:** రూ. 2,93,62,345.00 (సివిల్: రూ. 2,75,61,810/-+ ఎలక్ట్రికల్ రూ. 18,00,535/-)

**ధరావత్తు సొమ్ము:** రూ. 5,87,24700

**సెక్యూరిటీ డిపాజిట్:** టెండరు మొత్తములో 2.5%

**పనితీరు హామీ:** టెండరు మొత్తములో 5%

**పని పూర్తి కాలం:** 10(పది) నెలలు

ఆన్‌లైను బిడ్డు సమర్పణకు గడువు తేది మరియు సమయం: 25.01.2018న, 15.00 గం.లు

బిడ్డు ఫారంలు మరియు ఇతర వివరాలు: www.tenderwizard.com/AIR లేదా www.eprocure.gov.in వెబ్‌సైట్ నుంచి పొందగలరు.

**davp 22442/11/0013/1718**

# విజయభాను సంపాదకీయం

## భారతీయ సమాజం బహుళత్వానికి ప్రతీక

భారతీయ సమాజ చారిత్రక నేపథ్యానికి, స్వభావానికి రాజ్యాంగం అద్దం పడుతున్నది. భారతీయ సమాజం బహుళత్వానికి, లౌకిక విలువలకు ప్రతీక. స్వాతంత్ర్య సమరంలో మతవాదులు, వామపక్ష వాదులు మొదలుకొని అన్ని భావజాలాల వారు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, గణతంత్రం మొదలైన విలువలకు సార్వ జనీన ఆమోదం లభించింది. ఆ తరువాత రాజ్యాంగంలో ఈ విలువలు చోటుచేసుకు న్నాయి. లౌకికవాదం కూడా ఈ విలువలలో ఒకటి. కానీ లౌకికవాదమంటే అన్ని మతాలను దూరం పెట్టడం (మత రహితం) అనే అభిప్రాయం కూడా కొందరికి ఉన్నది. కేంద్ర ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి అనంత్ కుమార్ హెగ్డే లౌకికత్వంపై చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్వభావం గురించి, భారతీయ సామాజిక విలువల మీద ఆయన అవగాహనా రాహిత్యాన్ని సూచిస్తున్నాయి. తన తండ్రి ఎవరో తెలువని వారే లౌకికవాదులని ఆయన తేల్చివేశారు! ప్రజలు ముస్లింలమనీ, క్రైస్తవులమనీ, బ్రాహ్మణులమనీ, లింగాయతుల మనీ, హిందువులమనీ-ఇట్లా తమ కులాన్ని, మతాన్ని గర్వంగా చెప్పుకోవాలని ఆయన సూచించారు. కర్ణాటకలోని కొప్పాల్ జిల్లాలో జరిగిన ఒక కుల సభలో మాట్లాడుతూ- రాజ్యాం గాన్ని మారుస్తామని కూడా ఆయన సెలవిచ్చారు. రాజ్యాంగం లౌకికత్వ భావనను చాటుతున్న ది కనుక దానిని ఆమోదించాలని అంటున్నారు. కానీ, రాజ్యాంగాన్ని కూడా మారుస్తాం, మేం వచ్చిందే అందుకు అని కూడా హెగ్డే వివరించారు. భారత్ వంటి పరిణిత ప్రజాస్వామ్య దేశంలో కేంద్రం మంత్రి స్థాయిలో ఉన్న రాజకీయ నేత, లౌకికత్వం వంటి ఆధునిక విలువల గురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. హెగ్డే వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తంకావడంతో పాటు, పార్లమెంటులో కూడా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో కేం ద్రంలోని పెద్దలు హెగ్డే వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదని ప్రకటించారు. అయినప్పటికీ దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వ విధానాలపై సందేహాలు మాత్రం నివృత్తి కావడం లేదు. సాధారణ పరిస్థితుల్లోనైతే అనంత్ కుమార్ హెగ్డే వ్యాఖ్యలు ఇంతగా ప్రాధాన్యం పొందక పో యేవి. కానీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి మత ఉద్రిక్తతలు పెరిగాయనేది వాస్తవం. కొందరు సంఘ్‌పరివార్ అనుయాయులు మాట్లాడుతున్న తీరు, దేశంలో కొన్ని వర్గాలపై సాగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో నెలకొన్న విద్వేష పరిస్థితుల నేపథ్యంలో అనంత్‌కుమార్ హెగ్డే వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ నాయకుడైన అనంత్ కుమార్ హెగ్డే వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. కర్ణాటక ముఖ్యమంత్రి (సిద్ధరామయ్య) టిప్పు సల్తాన్ జయంతిని జరిపారు. ఇక ప్రజలు అజ్మల్ కసబ్ జయంతిని కూడా జరుపుకుంటారు అంటూ గతంలో హెగ్డే చేసిన వ్యాఖ్య వివాదా స్పదమైంది. ఒక మతాన్ని ఉగ్రవాదంతో పోల్చి నప్పుడు కూడా విమర్శలు వచ్చాయి. విద్వేష ప్రసంగాలు చేసినందుకు హెగ్డేపై గతంలో కేసు లు కూడా నమోదయ్యాయి. అనంత్ కుమార్ హెగ్డే ఇప్పటికి ఐదుసార్లు లోక్‌సభకు ఎన్నిక య్యారు. కేంద్రంలో మంత్రిగా ఉన్నత స్థాయి లో ఉన్నారు. ఆయన మాటలతో మాకు సం బంధం లేదని బీజేపీ పెద్దలు తేలిగ్గా వదిలేయ డం సబబు కాదు. ఇటీవల గుజరాత్‌లో ఎన్నికలు సమీపించేకొద్దీ ప్రచారసరళి హద్దు మీరిం ది. మాజీ ప్రధాని మన్మోహన్ వంటి ఉన్నత స్థాయి నాయకుల నిజాయితీ, దేశ భక్తిపై అను మానాలు రేపే స్థాయికి విమర్శలు చేరుకున్నా యి. వచ్చేఏడాది మే నెలతో కర్ణాటక అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అసెంబ్లీ ఎన్నికలు సమీ పిస్తున్నందున కాంగ్రెస్, బీజేపీ తీవ్ర ఒత్తిడికి లోనయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేప థ్యంలో ఇరుపక్షాల ఉన్నత నాయకులు రాజకీ య- సామాజిక వాతావరణం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలె. రాజ్యాంగంలో లౌకికవాదమనే పదం ఉండటం మూలంగా, దేశంలో మతవాదానికి సంకెళ్లు పడ్డాయనే తప్పుడు భావన కొందరిలో కలుగుతున్నది. వాస్తవానికి లౌకికవాదం రాజ్యాంగంలో ని ఒక పదానికి పరిమితమై లేదు. ఈ పదం దేశంలోని భిన్న మతాలను గౌరవించడానికి, వాటి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ఆటంకం కాదు. సాధారణంగా ఆధునిక రాజ్యాంగాలు ఆయా దేశాలలో ని సామాజిక స్వభావానికి అనుగుణంగా రూపొందుతాయి. ఆధునిక రాజకీయ, సామాజిక విలువలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. భారతీయ సమాజ చారిత్రక నేపథ్యానికి, స్వభావానికి రాజ్యాంగం అద్దం పడుతున్నది. భారతీయ సమాజం బహుళత్వానికి, లౌకిక విలువలకు ప్రతీక. స్వాతంత్ర్య సమరంలో మతవాదులు, వామపక్ష వాదులు మొదలుకొని అన్ని భావజాలాల వారు పాల్గొన్నారు.

# రైల్వే వంతెనల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

### ప్రాముఖ్యత సంతరించుకున్న జీఎం పర్యటన



రాయగడ: తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలో రాయగడ-టిట్లాఘడ్ సెక్షన్‌లో రెండు కొత్త వంతెనల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ పడిందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాయగడ జిల్లాలో రైల్వే జనరల్ మేనేజర్ ఉమేష్‌సింగ్ పర్యటించడం ప్రాముఖ్యత సంతరించుకోవడంతోపాటు ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది. ఈ మార్గంలో రైల్వే మూడో లైన్ కోసం ఇప్పటికే సర్వేలు పూర్తవడంతో రాయగడ-టిట్లా ఘడ్ మార్గంలో తెరువలికి సమీపాన ఓ వంతెన నిర్మించాల్సి ఉంది. దీంతోపాటు ఆరునెలల కిందట జిల్లాలో సంభవించిన వరదలకు ఇక్కడున్న ఓ పాత వంతెన విరిగిపోయిన విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో మూడోలైన్ కోసం ఓ వంతెనతోపాటు వరదలకు కొట్టుకుపోయిన పాత వంతెన స్థానంలో మరో కొత్త వంతెన నిర్మాణానికి రైల్వేశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో రెండు కొత్త వంతెనలకు అనువైన స్థల గుర్తింపు, ఇతర్రతా అంశాలపై ఉన్నతాధికారులు, రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో చర్చలు జరిపినట్లు రైల్వేవర్గాల విశ్వసనీయ సమాచారం. ఇక్కడ వంతెన విరిగిపోయిన కారణంగా ఈ మార్గంలో ఇప్పటికీ పలు రైళ్ల రాకపోకలను రైల్వే రద్దు చేసిన విషయం తెలిసిందే.

# ఫిబ్రవరి 26న స్విమ్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

తిరుపతి : తితిదే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆసుపత్రి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సిల్వం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు డాక్టర్ టి.ఎస్.రవికుమార్ ఏర్పాట్లు చేపట్టారు. స్విమ్స్ సమావేశ మందిరంలో స్విమ్స్ ఉన్నతాధికారులు, విభాగాధిపతులతో సమావేశ మయ్యారు. సిల్వర్ జూబ్లీని ఫిబ్రవరి 24వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. 24న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, 25న 1కె, 2కె, 5కె, 10కె మారథాన్ నిర్వహిస్తారు. 26వ తేదీన మహతి కళాక్షేత్రంలో సిల్వర్ జూబ్లీనిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సంచాలకులు వెల్లడించారు.

# రహదారి నిర్మాణం, మరమ్మతులకు నాణ్యతా ప్రమాణాలు పాటించండి

### జీవీఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ఒకటవ జోన్ 6వ వార్డులో ఏర్పాటు చేస్తున్న రహదారి, విస్తరణ పనులు సాంకేతికంగా సక్రమంగా ఉండేటట్లు చూడాలని యస్.ఇ డి.వేణుగోపాల్‌ను కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటనలో భాగంగా బుధవారం ఒకటవజోన్ 6వ వార్డులోని కైలాసగిరి కూడలి నుండి పోలీసు క్వార్టర్స్ రోడ్, విశాళాక్షినగర్ మెయిన్‌రోడ్‌లో వేసిన బి.టి రోడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమానంగా రోడ్డు ఉండేటట్లు చూడాలని, 60 అడుగులు ఉండేటట్లు చూడాలని కోరారు. కెర్బ్‌వాల్, సెంట్రల్ లైన్ ఏర్పాటు చేయాలని, డిజైన్ ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.

భవిష్యత్ దృష్ట్యా డ్రెయిన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్దానికులు ఫిర్యాదు మేరకు లారీ స్టాండ్ వలన ఎదుర్కొంటున్న సమస్యలు, ఇసుక వలన ఏర్పడే సమస్య, గొర్రెలతో ఎక్కువ సంఖ్యలో వ్యాపారం నిర్వహిస్తున్నందు వలన ఎదురయ్యే సమస్యలను విని, పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. అనంతరం త్రాగునీటి పైపు పగలడం వలన నీరు లీకవుతుందని, నిన్న ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు బాగు చేయలేదని విజ్ఞప్తి చేశారు.

తక్షణం వాటర్ పైప్ లీకేజిని అరికట్టాలని ఆదేశించారు. ఏ.ఇ అసిస్టెంట్‌లకు వారం రోజుల జీతం కట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డ్రెయిన్ల క్లియరెన్స్, నిర్వహణ సక్రమంగా లేనందున అసంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం పాత డెయిరీ ఫారం ఆదర్శనగర్‌లో రోడ్ ఫార్మేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అన్ని విభాగాల వారు సమన్వయంతో పనులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

తదుపరి హనుమంతవాక జంక్షన్ వంతెన విస్తరణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ సత్యవతి, యస్.ఇ వేణుగోపాల్, ఇన్‌ఛార్జి ఇ.ఇ దిలీప్, ఏ.సి.పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## కోరికలు

ఆలోచనల నుండి కోరికలు ఉద్భవం
ప్రగతి సాధన పతనం అనుభవం
ఆలోచనల వలనే సాధ్యం
కోరికల వలన కర్మాచరణ
వివిధ పరిణామాల సంభవం
కోరికలకు అంతం ఎక్కడ?
సముద్రంలో అలల వలే
కోరికల నిరంతర ప్రవాహం
మానసిక చింతన, ఆందోళన
అలుపెరుగని జీవిత పోరాటం
కోరికలను జయించుట కంటే
నియంత్రణే ఉత్తమం
నిత్యజీవిత పోషణార్థం
అవసరమైన వాటికోసం ప్రయత్నం
మనస్సు పగ్గాలతో కోరికల
గుర్రాలకు కళ్లెం వేస్తూ
సంతృప్తితో నిండైన జీవితం
అత్యుత్తమం, సదా ఆచరణీయం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665


# పంచాంగం

మాసం : ధనుర్మాస; తిథి : దశమి తె.9.07; చిత్ర ఉ.7.18; ప.వ.1.09ల 2.49.

**గురువారం 11-01-2018**

**మేషం :** క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ సంతానం ఆరోగ్యంలో, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. ప్రయాణాలలో చికాకులు తప్పవు. కార్మికులకు అధిక శ్రమ, చికాకు, త్రిప్పట తప్పదు. కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. **వృషభం:**నూతన వ్యాపారాలు కొనసాగిస్తారు. చేపట్టిన పనులను నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఇతర దేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బంధుమిత్రులలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్పెక్యులేషన్ చేసే వారికి మెలకువ అవసరం. సినిమా రంగాల్లోని వారికి సంతృప్తి కానవస్తుంది. పాత సమస్యలు పరిష్కార మార్గంలో నడుస్తాయి. **మిథునం :** మిమ్మల్ని చూసి ఈర్ష్య పడేవారు అధికంగా ఉన్నారని గమనించండి. హోటల్, తినుబండారాల వ్యాపార రంగాలలోని వారికి అనుకూలమైన రోజు కాదు. సంఘంలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాలలోని వారికి కలసివచ్చును. అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరును. **కర్కాటకం** :గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు మూలక సమస్యలు తలెత్తవచ్చు, జాగ్రత్త వహించండి. పూర్వపు పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. దైవ దర్శనం చేసుకొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. ఇంజనీరింగ్, వైద్య రంగాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **సింహం** : ఉద్యోగస్తులకు పురోభివృద్ధి కానవచ్చినా.. కొంతమంది మాటతీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. రాజకీయాలలోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరుతుంది. భాగస్వామి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. **కన్య** : సాహిత్య సదస్సులలోను, బృంద కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. మీ చుట్టుప్రక్కల వారిలో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. సిమెంటు, ఇసుక, ఇటుక, తాపీ పనివారికి అభివృద్ధి. ఊహించని ఖర్చులు మీ అంచ నాలు దాటినా మిత్రుల సహాయ సహకారాల వల్ల సమసిపోతాయి. నిరుద్యోగులు ఉద్యోగానికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **తుల** : కుటుంబ సభ్యుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందు తాయి. ఆర్థిక విషయాలలో చురుకుదనం కానవస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారు, సహకార సంఘాలలోని వారు పనిలో ఏకాగ్రత వహించలేక పోవడంవల్ల అధికారులతో మాటపడాల్సి వస్తుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. అన్ని రంగాలలోని స్త్రీలకు చాలా యోగప్రదంగా ఉండగలదు. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. **ధనుస్సు** : విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్టాకిస్టులకు, బ్రోకర్లకు, ఏజెంట్లకు అనుకూలం. పారిశ్రామిక రంగంలోని వారికి సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. బిల్లులు చెల్లించగలుగుతారు. ప్రయత్నాలలో ఒకరి వైఖరి ఆందోళన కలిగిస్తుంది. పూర్వ పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. **మకరం** :నూతన పెట్టుబడలకు అనుకూలమైన కాలం. స్టేషనరీ రంగాలలో వారికి నిరుత్సాహం, క్రయ విక్రయదార్లకు యోగప్రదంగా ఉండగలదు. మీ వ్యక్తిగత విషయాలు బయటికి తెలియకుండా గోప్యంగా ఉంచండి. ప్రచురణ, పత్రికా రంగంలోని వారికి మందకొడిగా ఉండగలదు. **కుంభం** :మీ ఆంతరంగిక సమస్య లకు పరిష్కారమార్గం కానవస్తుంది. ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. విద్యా, సాంస్కృతిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వాములు ఆసక్తికరమైన విషయాలను చర్చిస్తారు. ఐరన్, ఆల్కహాల్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. వస్త్ర వ్యాపారస్తులకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మీనం** :ప్రియత ములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. వాహన చోదకులకు ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉంది,

# సాయిబాబా చిన్న కథలు



### సత్యం వద - ధర్మం చర

ఒకానొక సమయంలో ప్రహ్లాదుని కుమారుడైన విరోదనుడు, అంగీరసుని కుమారుడైన సుధర్ముడు ఒక వాదనలో పోటీపడ్డారు. గెలుపొందిన వాడికి ఓడిపోయిన వాడు తన ప్రాణమునర్పించాలి అన్న షరతు విధించుకున్నారు. పోటీలో జయాపజయములను నిర్ణయించడానికి న్యాయ నిర్ణేతగా ఒక సమర్థుడైన వ్యక్తి కావలసి వచ్చింది. అతడు ఎట్టి సంకుచిత భావములు లేనటువంటి వాడై వుండాలి. తన పర బేధభావములను పాటించని వాడై ఉండాలి. అందరూ ప్రహ్లాదుని న్యాయనిర్ణేతగా వుండమని ప్రార్థించారు. ప్రహ్లాదుడు ఒప్పుకున్నాడు.

పోటీ ప్రారంభమైంది. ప్రహ్లాదుడు అన్నింటిని శ్రద్ధగా శాంతంగా గమనిస్తున్నాడు. చివరకు విరోదనుడు ఓడినట్లు, సుధర్ముడు గెలిచినట్లు నిర్ణయించాడు. సుధర్ముడు పట్టలేని ఆనందంతో ప్రహ్లాదునికి నమస్కరిస్తూ "మీరు పుణ్యపురుషులు. జగత్తునందు పుణ్యపురుషులే లేకున్న జగములెట్లు పగలు వెలుగుగాను! వాదనలో ఓడినవాడు గెలిచిన వాడికి ప్రాణములివ్వాలి అని తెలిసి కూడా సత్యాన్ని పాటించి మీ కుమారుని ఓటమిని అంగీకంరించారు. సత్యాన్నాస్తి పరో ధర్మః అన్న శ్రుతి వాక్యమును అక్షరాలా పాటించారు. మీరు ఇట్టి సత్యవాక్య పరిపాలకులు గనుక, అటువంటి వారి కుమారుని ప్రాణములను నేను తీసుకోను. మీ సత్యమే మీ కుమారుని రక్షించింది" అన్నాడు. విరోచనుడు స్వాభావికంగా దుర్మార్గుడు ప్రహ్లాదుని భక్తిప్రపత్తులు, ధర్మనిరతి అతనిలో లేవు. ప్రహ్లాదుని మనుమడు బలి చక్రవర్తి. అతనికి తాతయైన ప్రహ్లాదుని సద్గుణంబులు పుట్టుకతోనే అబ్బినాయి. విరోదనుడు ప్రహ్లాదుని తండ్రియైన హిరణ్యకశిపుట వలె దురాలోచనలతో దుష్క్రియలతో కాలం గడిపేవాడు. కానీ ప్రహ్లాదుని సత్యసంధత (నీతినిజాయితీ) వలన విరోచనుడు రక్షింపబడినాడు.


### త్రికరణ శుద్ధి

ఒకానొక సమయంలో ఆదిశంకరుల వారు దిగ్విజయ యాత్ర సలిపి పుణ్యక్షేత్రమైన కాశీపట్టణాన్ని చేరినారు. కాశీ విశ్వనాధుని దర్శించుటకు ఆలయము ప్రవేశించి ఈ విధంగా ప్రార్థించినాడు.

"ఈశ్వరా! నా పాపములను పరిహారం గావించుకునే నిమిత్తమై నేనిక్కడికి వచ్చాను." అన్నాడు. "ఆదిశంకరులు పాపం చేయడం ఏమిటి? సాక్షాత్తు శంకరుని అవతారమని ప్రతీతి కదా! ఇదేమిటి" అని కలవరపడ్డారు అతని శిష్యులు.

"సర్వేశ్వరా! నేను మూడు పాపములు చేశాను. మొదటి పాపము ఏమిటి? భగవంతుడు మనస్సుకు, వాక్కుకు అతీతమైనవాడని తెలుసుకున్నానే. కానీ, ఆచరణలో పెట్టలేకపోతున్నాను. నిన్ను ఈ

# సంకీర్తన



విధంగా స్తుతించాను."

" ఈశ గిరీశ సరేశ పరేశ పన్నగభూషణ నమో!
సాంబసదా శివ శంభోశంకర శరణం తవచరణ యుగళ!"

ఇది పాపం కదా! "యతో వానా వివర్తంతే అప్రాస్య మనసా సః" అనగా నీవు వాక్కుకు అతీతమైన వాడని అర్థం. అది తెలుసు. కానీ నేను చేసిందేమిటి?" అందరికీ భగవంతుడు వాక్కుకు అతీతమైనవాడని చెప్పాను. ...సశేషం

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## బౌద్ధ మేళ కరపత్రం విడుదల

అనకాపల్లి : తుమ్మపాల గ్రామ పంచాయితీ పరిధి బొజ్జన్న కొండవద్ద విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యమున, బౌద్ధ మేళ కార్యక్రమంనకు సంబందించిన కరపత్రం సమఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోరా వేణుగోపాల గౌతమ్ విడుదల చేసారు. 16వ తేదీ ఉదయం బుద్ధుని కొండ ప్రధాన ప్రవేశ ద్వారం నుండి, కొండపై వరకు, బుద్ధ విగ్రహములతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని, బల్లా నాగభూషణం, ఒక ప్రకటనలో తెలిపారు. బౌద్ధ బిక్షవులతో పూజ ప్రార్ధనలు, బుద్ధ వందనములు, బౌద్ధ పుస్తక విక్రయాలు నూతన బౌద్ధ క్యాలెండర్, బుద్ధ చరిత బుక్ ఆవిష్కరణ, తదితర కార్యక్రమాలు ఈ కర పత్రంలో పొందుపరిచి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యమ్రంలో సిద్ధార్ధ సోషల్ సర్వీస్ సభ్యులు మద్దాల బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతీ సంప్రదాయాల ప్రతీక సంక్రాంతి

### తెలుగు మహిళ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాధమ్మ





అమలాపురం : తెలుగు ప్రజల సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త శ్రీమతి బి.ఎస్. రాధమ్మ అన్నారు. అమలాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎస్.ఎల్.వి. బాల అధ్యక్షతన జరిగిన సంక్రాంతి సంబరాల్లో శ్రీమతి రాధమ్మ విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగిమంటలు, గంగిరెడ్ల విన్యాసాలు, కొమ్మదాసరి, సోదెమ్మ, హరిదాసు వేషధారణ, విద్యార్ధినుల నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పండుగుల, సంప్రదాయాలు అనే అంశంపై విద్యార్ధినులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్ధినుల రంగవల్లులు సంక్రాంతి సంబరాలుగా అంబరాన్నంటాయి. విద్యార్ధినులకు, అతిధులకు పులిహోర, బూరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని బాల, రాధమ్మ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సమావేశానికి సీనియర్ ఉపాధ్యాయులు ఎం.ఎస్.ఎన్. మూర్తి, శ్రీమతి ఎలిజబెత్‌రాణి, కె. ముక్తేశ్వరరావు, ఎం. హనుమంతరావు, బి. సత్యనారాయణ, సి.హెచ్. హరిహరబాబు, జి. వెంకటేశ్వరరావు, పి.డి. శంకరరావు, డి.ఎస్.ఆర్.కె. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ క్వీన్స్ మేరి బాలికోన్నత పాఠశాలలో


# మైక్యూర్ ఆసుపత్రిచే ఆరోగ్య అవగాహనా సదస్సు



విశాఖపట్నం: విశాఖపట్నం కోటవీధికి చెందిన ప్రభుత్వ క్వీన్స్ మేరి బాలికోన్నత పాఠశాలలో మైక్యూర్ ఆసుపత్రి వారిచే ఉచిత ఆరోగ్య అవగాహనా సదస్సును ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో చదువుకునే విద్యార్ధినులకూ మరియు ఉపధ్యాలకు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూత్రాలని తెలిపారు. మంచి ఆరోగ్యానికి వ్యాయామం మరియు శుభ్రత ఎంత ముఖ్యమో అలాగే పౌష్ఠిక ఆహారము తప్పనిసరి అని సీనియర్ నర్సింగ్ సూపెరింటెండెంట్ ప్రియా గారు తెలిపారు. ఈ సదస్సుకు సుమారు 110 మంది విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. పిల్లలకు సులువుగా అర్ధమవ్వటానికి కొన్ని టీచింగ్ ఎయిడ్స్ ని కుడా వాడారు. ఈ తరహా ఆరోగ్య అవగాహనా సదస్సులను ప్రతీ గవర్నమెంట్ మరియు ప్రైవేటు పాఠశాలలో చేపట్టి ప్రతీ విద్యార్థిలో చైతన్యము కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్టు ఆసుపత్రి మేనేజర్ నాగేశ్వరరావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టరు కే .సువర్ణ, ఇంచార్జి సి.హెచ్. చినసూర్య నారాయణ మరియు ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ గౌరీ నాయుడు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దాటాక చిత్ర ప్రదర్శనలు రద్దు చేయాలి

### - బ్లాక్‌లో అమ్మకాలకు కళ్లెం వేయాలి - కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్



కాండ్రేగుల వెంకటరమణ

అనకాపల్లి : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిసిగ్గుగా అర్ధరాత్రి దాటాక 'అజ్ఞాతవాసి' చిత్రం ప్రత్యేక ఆటలు ప్రదర్శనకు అనుమతి ఇవ్వడం సమంజసం కాదని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. గతంలో అర్ధరాత్రి చిత్ర ప్రదర్శనలు, ప్రీమియర్ షోల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నాయని ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే మళ్లీ అర్ధరాత్రి చిత్ర ప్రదర్శనలను పునరుద్దరించడం సిగ్గుచేటన్నారు. కాగా పదవ తేదీ నుంచి 17వ తేదీ వరకు అర్ధరాత్రి దాటాక ఒంటి గంట నుంచి మరుసటి రోజు 10 గంటల వరకు చిత్రం ప్రత్యేక ప్రదర్శనలకు రాష్ట్ర హెూం శాఖ ఉత్తర్వు (మెమో నెం. 3829/జనరల్.ఏ/ఏ2/2017 తేది : 8-1-2018) జారీ చేయడం శోచనీయమన్నారు. అర్ధరాత్రి దాటాక కారణం లేకుండా రోడ్లపై తిరగకూడదని, నిత్యం ప్రచారం చేసే పోలీస్ శాఖను పర్యవేక్షించే హెూం శాఖే ఈ ఉత్తర్వు జారీ చేయడం విచారకరమన్నారు. అర్ధరాత్రి చిత్రప్రదర్శనలను ఆసరాగా చేసుకుని అసాంఘిక శక్తులు పెచ్చరిల్లే ప్రమాదం లేకపోలేదన్నారు. సినిమా టికెట్ల బ్లాక్‌లో అమ్మకాలను నిరోధించాలన్నారు. కొన్ని థియేటర్ల యాజమాన్యాలు బుకింగ్ కౌంటర్‌లో విక్రయించాల్సిన టికెట్లను బ్లాక్‌లో విక్రయించేందుకు ఏర్పాట్లు చేసుకున్నాయని ఆరోపించారు. తెలంగాణా ప్రభుత్వమైతే ఉదయం 8 గంటల ప్రదర్శనలకు అనుమతి ఇచ్చింది గాని అర్ధరాత్రి ప్రదర్శనలకు ఇవ్వక పోవడానికి ఈ సందర్భ:గా ఆయన గుర్తు చేశారు.

తక్షణం అర్ధరాత్రి దాటాక చిత్ర ప్రదర్శనలను రద్దు చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించాలని వెంకటరమణ డిమాండ్ చేశారు. ప్రేక్షకుని భద్రతే సినిమా థియేటర్ల పరమా వధిగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎంఆర్పీ కంటే అధికంగా అమ్మకాలు చేసే సినీ థియేటర్ల యాజ మాన్యా లపై తూనికలు కొలతల శాఖ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సినీ థియేటర్లలో ఒకే రకం వస్తువుకు వేర్వేరు ధరలకు విక్రయించడం చెల్లదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సినిమా థియేటర్లలో వాహనాల పార్కింగ్ పేరుతో జరుగుతున్న దోపిడీని అధికార యంత్రాంగం అరికట్టాలని వెంకటరమణ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరు



ఆలమూరు : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్‌పిటిసి దండంగి మమత అన్నారు. మండల పరిధిలో బుధవారం ఆఖరుగా చింతలూరు, సూర్యారావుపేట గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు గెద్దాడ వెంకట నారాయణమూర్తి, కాలా రాజవేణి సాయిబాబుల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ నాతి బుజ్జి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు సంక్షేమ పధకాలను లబ్దిదారులకు అంద జేసి నూతనంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎఎమ్‌సి ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి(నల్లబాబు), ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి ఎమ్.వి.వి. నాగభూషణం, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏఓ కె.వి.ఎన్.రమేష్‌కుమార్, ఎలక్ట్రికల్, హౌసింగ్ ఏఈలు జి.వి.ఆచారి, ఎస్.జేజిబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతలూరు ఉపసర్పంచ్ మంజుల నిరసన :- మండల పరిధిలో ఆఖరుగా బుధవారం చింతలూరులో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఆ గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి మంజులను ఆహ్వానించకపోవడంపై ఆమె, పలువురు వార్డుమెంబర్లు, గ్రామస్తులు తీవ్ర నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు టిడిపిలో ఎంతో గౌరవం వుందని గొప్పలు చెప్పుకుని ఈ రకంగా ఒక మహిళా ఉపసర్పంచ్‌ని ప్రభుత్వ కార్యక్రమం అయిన జన్మభూమికి పిలవకపోవడం పలువురు విమర్శించడం విశేషం.

## కొడిపందాలు, అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే జైలు తప్పదు

### పరవాడ సిఐ పివివియస్ఎన్.కృష్ణారావు

పరవాడ:పరవాడ మండలములో సంక్రాంతిసంబరాలు నిర్వహించే వారు తప్పనిసరిగా మైక్ ,స్టేజివేయటానికి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలిని పరవాడ సిఐపివివియస్ ఎన్ కృష్ణారావు అన్నారు. బుదవారము పరవాడ పోలీసుస్టేషన్లలో విజయభానుప్రతినిధితో అయన మాట్లడుతూ సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించే నిర్వహకులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలిని, కొడిపందాలు, జుధం, బల్లాటలు, ఎడ్లపందాలు వేయరాదుఅన్నారు. లాఅండ్ అర్డర్ కూ ఎటువంటి భంగం కలిగించకూడదని అన్నారు. హద్దుమీరిప్రవర్తిస్తే ఎంతటి వారికైన చట్టారీత్యాచర్యలు తప్పవనిఅన్నారు. సంక్రాంతిసంబరాల్లో భాగంగా ఎవరైన అసాంగిక కార్యకలపాలుగాని , అశ్లీల నృతాలుగాని వేస్తే జైలుతప్పదని హెచ్చరించారు. అదేవిధంగా సంక్రాంతిపండుగకుఊళ్ళువెళ్ళేవారు ఎవ్వరైన ఉంటేముందుసు సమాచారముపరవాడస్టేషనువాళ్ళుకుతెలిపాలాని అన్నారు. ఈసమావేశంలోఎస్ ఐ వెంకటరావుమరియుస్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రయోజనార్ధమే జన్మభూమి



నర్సీపట్నం : ప్రజలు ప్రయోజనం కే జన్మభూమి కార్యక్రమం ఆర్డీఓ కె. సూర్యారావు అన్నారు. బుధవారంపాల్గొన్నారు.

రేషన్‌కార్డులు పంపిణీ చేసారు. సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, యంపిపి రమణమ్మ, మహలక్షి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



సమావేశంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రావులపాలెం : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధేయంగా పనిచేస్తోందని ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం మండల పరిధి ఊబలంక, కొమరాజులంకల్లో ఆయా సర్పంచ్‌లు దేవర వెంకాయమ్మ, గాడి ఝాన్సీ క్రిష్టాఫర్‌ల అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు మట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతోపాటు ప్రజా సమస్యలను పరిష్కరిం చడానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా అర్హులకు రేషను కార్డులు, పింఛన్లు, విద్యార్ధులకు స్కాలర్ షిప్పులు అందచేశారు. ఆరోగ్య శాఖ, పశు సంవర్ధకశాఖ, వ్యవసాయశాఖ, విద్యాశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ళు పలువురిని ఆకట్టుకున్నాయి. గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడి కార్యకర్తలుచే సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. స్థానిక సంహింత కళాశాల విద్యార్థులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన స్టాళ్ళపై స్థానికులకు అవగాహన కల్పించారు. గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వీధులను శుభ్రపరుస్తూ, పరిశభ్రతపై ప్రజలను చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ శేషగిరిరావు, డిసి ఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, కుడిపూడి శ్రీనివాసరావు, యంపిటిసిలు, తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**గ్రేటర్ విశాఖ 15వవార్డు ఎస్‌సి అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. గంట్యాడ శంకరరావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. జివియంసి ఎదురుగా వున్న గాంధీపార్కు వద్ద బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం ప్రతిష్టించాలని కలెక్టర్ అనుమతినివ్వాలని, జివియంసి హైస్కూల్‌లో ఖాళీగా వున్నటీచర్లు, ఆయాలను, వాచ్‌మెన్‌లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గంట్యాడ శంకరరావు, శాంతకుమారి, ఎం.అప్పారావు, బొత్స దేవుడు, కె.శ్రీనివాస్, వంకర ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.**

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

**నోటీసు**

**మహారాజశ్రీ విజయనగరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP 155/17 OS 925/06**

**Between : మజ్జి అప్పల సూర్యనారాయణ ...Dhr**

**and**

**నామాల ఎల్లారావు ...Jdr**

**Jdr**
**నామాల ఎల్లారావు**
**S/o. లేటు అప్పన్న**
**నాగవంశపు వీధి,**
**ముత్యాలమ్మ గుడి దగ్గర**
**దాసన్నపేట, విజయనగరం.**

పై నంబరు కేసులో యిందలి Jdr అయిన సదరు ఆసామికి మీ యొక్క కేసు **తే 23-01-2018 దిన** వాయిదా అయి ఉన్నది. ఆ దినము ఉదయం **గం.10.30 ని॥లకు** మీరు గాని, మీ వకీలు గారు గాని వచ్చి పైన తెలిపిన కోర్టులో మీ పక్షాన వాదన విన్పించవలసినదిగా, లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియ పరచడమైనది.

**P.V. వరలక్ష్మి**
**అడ్వకేటు**
**విజయనగరం**
**Cell: 9966979712**

**నోటీసు**

**మహారాజశ్రీ విజయనగరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP 157/17 OS 468/06**

**Between : మజ్జి అప్పల సూర్యనారాయణ ...Dhr**

**and**

**నామాల ఎల్లారావు ...Jdr**

**Jdr**
**నామాల ఎల్లారావు**
**S/o. లేటు అప్పన్న**
**నాగవంశపు వీధి,**
**ముత్యాలమ్మ గుడి దగ్గర**
**దాసన్నపేట, విజయనగరం.**

పై నంబరు కేసులో యిందలి Jdr అయిన సదరు ఆసామికి మీ యొక్క కేసు **తే 23-01-2018 దిన** వాయిదా అయి ఉన్నది. ఆ దినము ఉదయం **గం.10.30 ని॥లకు** మీరు గాని, మీ వకీలు గారు గాని వచ్చి పైన తెలిపిన కోర్టులో మీ పక్షాన వాదన విన్పించవలసినదిగా, లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియ పరచడమైనది.

**P.V. వరలక్ష్మి**
**అడ్వకేటు**
**విజయనగరం**
**Cell: 9966979712**

**మహారాజశ్రీ విశాఖపట్నం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**OS 1648/2016**

**Between: P.లక్ష్మి తులసి ...వాది**
**And**
1. **C.H.సుసీల &**
2. **మళ్ళ నాయుడుబాబు ...ప్రతివాదులు**

**నోటీసు**

**To:**
**మళ్ళ నాయుడుబాబు**
**S/o. late చిన అప్పారావు**
**హిందూ, aged 40 years,**
**R/at A.Block, 107,**
**Ambedkar colony,**
**Near R&B office,**
**KSR Pleasent Valley**
**Marripalem, Visakhapatnam-530018.**

పై నెంబరు దావాను వాది అగు లక్ష్మి తులసి గారు మీ మీద మరియు సుసీలగార్ల మీద, వారు మీకు రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజు నెం.1764/2015 dt.09-04-2015 ను రద్దు చేయమని దావా వేసినారు. సదరు దావాలో కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినా, మీరు అందుకొనక తప్పించుకొనుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమన్నారు. పై నెంబరు దావా, పై తెలిపిన కోర్టు ఎదరన **17-01-2018**న వాయిదా అయివున్నది. ఆ రోజున మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం **10.30 గంటలకు** హాజరయి మీ ఆక్షేపణలు తెలుపవలసినదిగా లేనియెడల మీ పరోక్షమున ఈ కేసు తీర్మానించడమగును.

**(కోర్టు ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా 17-01-2018**

వి.వి.రమణ ప్రసాద్
**C.సోమసుందరం**
**A.అర్చన**
**అడ్వకేట్స్**
**పెందుర్తి, విశాఖపట్నం.**
**Cell:9346650651**

విశాఖపట్నం
09-01-2018

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.1194/2017**

**Between**
**Binayaka Complex Owners Welfare Association, rep., by its President. ...Plaintiff**
**And**
**Umabala Constructions Pvt., Ltd., Rep., by its GPA holder Sri Jugal Kishore Rawat & 5 others ...Defendants**

**NOTICE**

Please take notice that the above suit filed by the plaintiff against the defendants for removal of illegal and unauthorized consturctions made by the 1st defendant in the cellar floor and set back spaces in "Binayaka Plaza (Vinayaka Complex)", Dabagardens, Main Road, Visakhapatnam stands posted to **23-01-2018.** Therefore as per the directions of the Honourable Court this notice is issued requiring all the persons who interested in the subject matter of the suit to enable them to apply to the court to make them as parties to the suit by appearing on **23-01-2018 at 10.30 AM** before the Honourable Court.

**//BY ORDER OF THE COURT//**

**C.V.VEERABHADRA RAO**
**Advocate**
**Off:16, 1st Floor, Arunodaya Complex,**
**Dwarakanagar, Visakhapatnam.**
**Phone : 0891-2540152**

# బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కైవసం

యానాం : పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌ను యానాం క్రీడాకారులు సాధించి సంచలనం సృష్టించారు. యానాం యూత్ బాస్కెట్‌బాల్ తరుపున ఏటా జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొని ప్రధమస్థానం సాధించారు. పుదుచ్చేరి స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో సుమారు 12 జట్లు పాల్గొనగా డిపెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న పుదుచ్చేరి మ్యాజిక్ జట్టును ఫైనల్‌లో మట్టికరిపించారు. రక్షాశ్రీరాం, జోసి అత్యధిక స్కోర్ సాధించారు. ఎ. సాయికుమార్, ప్రభాకర్, సంజయ్, జి. ప్రసాద్, సాగర్ తదితరులు చక్కటి ప్రతిభ కనబరిచారని ఇన్‌చార్జి బాస్కెట్‌బాల్ శిక్షకుడు రాయుడు తెలిపారు. చింతారామకృష్ణ, ఐజికె మోహన్, కొప్పనాతి రమేష్, భాస్కర్, నక్కల సుబ్బన్న, ఎపి సత్యనారాయణ బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో గడిపిన వీరనరేష్

పాకిస్థాన్‌లో నిర్వహించిన సర్జికల్ స్ట్రైకల్‌లో పాల్గొన్న లెఫ్టినెంట్ కల్నల్ పోలేటి లక్ష్మీ వీర నరేష్ ప్రజా ఉత్సవాల్లో పాల్గొనేందుకు యానాం వచ్చిన సమయంలో గిరియంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గడిపారు. పట్టుదల, అంకితభావం ఉంటే అనుకున్న లక్ష్యం ఎంతటిదిదైనా ఖచ్చితంగా సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు.

తల్లిదండ్రులు ఆశిస్తున్న లక్ష్యాలను నెరవేర్చేందుకు విద్యార్థులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తద్వారా భవిష్యత్ ఉన్నతంగా తీర్చుకొనే అవకాశం ఉంటుందని యానాంకు పేరు వస్తుందని విద్యార్థులకు సూచించారు. దేశం కోసం పనిచేస్తున్నామన్న భావన ప్రతిఒక్కరిలో ఉండాలని ఆత్మస్థైర్యాన్ని విడనాడకుండా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దంగేటి త్రిమూర్తులు, ఉపాధ్యాయులు, తదితరలు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం అందడంలేదంటూ దివ్యాంగుల ఆందోళన

యానాం : పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ఇస్తున్న ఉచిత బియ్యం అందడంలేదంటూ దివ్యాంగులు ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం మధ్యాహ్నం పలువురు దివ్యాంగులు గత ఆరునెలలుగా ఉచిత బియ్యం నెలకు 15 కేజీల చొప్పున సరఫరాచేయడంలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నెల రావలసిన పింఛన్లుకూడా డిపాజిట్‌కాలేదని ఆరోపించారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తుండుగా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ వైకరివలనే ఈ పరిస్థితి దాపురించిదని ఆరోపించారు. ముందెన్నడు ఇటువంటి పరిస్థితి చూడలేదని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ అనేక పథకాలు అమలు కాకుండా అడ్డుకొవడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పాడుతున్నాయని దివ్యాంగులపైన ఈ విధంగా బాధపెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో మేము ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడుతుందని కంట తడిపెట్టారు. ఎంతోమందికి ప్రతినెల పింఛన్‌లు, ఉచితబియ్యం ఇస్తు పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా ఈ పథకాలను అమలుచేస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు గవర్నర్ వైకరిపై ప్రజలకు వివరిస్తున్నా వీటిపై ప్రజలు మాట్లాడక పోవడం చాలా దురదృష్టకరమని వాపోయారు. ఇప్పటికైనా గవర్నర్ ప్రజావ్యతిరేక విధానాలు మానుకొని ప్రజలకు సేవలు అందించాలని లేనియెడలా దివ్యాంగులమైన మేమే ఆందోళన చేపట్టడానికి సిద్దపడతామని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని దివ్యాంగులు అన్నారు.

# సుంకరపాలెంలో వైఎస్ఆర్ సిపి పల్లె నిద్ర

తాళ్లరేవు : మండలంలోని సుంకరపాలెం పంచాయతీ పరిధిలో చింతాకులవారి పేటలో వైఎస్ఆర్‌సిపి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ముమ్మడినియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పితాన బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానికి రామాలయం వద్ద సమావేశం నిర్వహించి ప్రజలనుంచి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని రేషన్ దుకాణం అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మించాలని పదేళ్ళనుంచి ప్రజా ప్రతినిధులను అధికారులను కోరుతున్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండలాధ్యక్షుడు మల్లాడి భైరవమూర్తి, కె. బాలసుబ్రమణ్యం, పి. రత్నకుమారి, టి. నాగేశ్వరరావు, ఎ. బాబూరావు, కె. వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్లే స్కూలులో ఘనంగా సంక్రాంతి వేడుకలు

అనకాపల్లి ... పట్టణంలో కిడ్‌జి ప్లేస్కూల్‌లో సంక్రాంతి వేడుకలు బుదవారం ఘనంగా జరిగాయి. చిన్నపిల్లలు వివిధ వేషదారణతో అందరిని ఆకట్టుకున్నారు. గ్రామీణ వాతవరణం ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. బోగిమంటలను వేసి, కేరింతలు కొట్టారు. ఉపాధ్యాయులు, పిల్లలకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి, వివిధ రకాల వేషదారణలు వేయించి, ఆకట్టుకునే రీతిలో ప్రదర్శనుల ఇప్పించారు. భారతీయ సాంస్కృతి ఉట్టిపడేలా విద్యార్దులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, కుసుమ, కళ్యాణి, నాగలక్ష్మి, స్వప్న, కేశవి, విద్యార్దులు ఎస్.వి కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా రాష్టనికే ఆదర్శం

**---జిల్లా ప్రజల ఆధారాభిమానాలు మరువ లేనివి**

**----ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

కాకినాడ:రాబోయే ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లాలోని అన్నీ నియోజకవర్గల్లోనూ తెలుగుదేశం పార్టీ విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు కాకినాడ లో ఏర్పాటుచేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయన్ని ఆయన బుధవారం ప్రారంభించారు మధ్యాహ్నం12గంటలకు హెలికాప్టర్ లో కాకినాడకు చేరుకొన్నారు మంత్రులు ఎమ్మెల్యేలు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన కాకినాడలో నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాను ఆదర్శంగా తీసుకొని అన్నీ జిల్లాల్లోనూ తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను ఏర్పాటుచేయలన్నారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలని ఈ దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు జిల్లా ప్రజల ఆధారాభిమానాలు మారువలేనివి ఆయన అన్నారు ఇక్కడి నుండి నేరుగా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గ్రామంలో జరిగే జన్మభూమి-మాఊరు సభకు బయలుదేరి వెళ్ళారు

# సంక్రాంతి సంబరాలలో విజేతలకు బహుమతులు అందజేత

ఆలమూరు :- మండల పరిధి చొప్పెల్లలో గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలులో నిర్వహించిన పలు పోటీలలోని విజేతలకు బుధవారం సర్పంచ్ మెర్ల సత్యవతి గోపాలస్వామి చేతుల మీదుగా బహుమతులను అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, కార్యదర్శి ఎమ్.శివకుమార్, పలువురు వార్డు మెంబర్లు, హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాడలో జన్మభూమి రచ్చరచ్చ

**--పోలీసులే అత్యుత్సాహంతో అడ్డుకుంటున్న వైనాలు**

**---ప్రజా సమస్యలకు ప్రజా ప్రతినిధులు-అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారా,,,,,?**

**---జన్మభూమిని ఎందుకు హుందాగా నిర్వహించలేకపోతున్నారు,,,,?**

**---ప్రజాస్వామ్యం ఉన్నట్టా,,,?లేనట్టా,,,?**

పెదపూడి; ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజల వద్దకు పాలన ప్రజా సంక్షేమమే ద్యేయం ఇంటిఇంటికీ తెలుగుదేశం పార్టి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతులకు పరిష్కారం చూపే వేదికగా ఎన్నికల సమయంలో ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు సంక్షేమ పథకాలు అర్హత ఉండి అందని వారు ఎవరైనా ఉంటే న్యాయం చేసి ప్రతిపక్షమే లేని ప్రభుత్వన్నీ నిర్మించాలని అధికార యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంతో పకడ్బందీగా అధికారికంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు రచ్చ రచ్చగా మారుతున్నాయి ఈ నెల 2వ తేదీ నుండి ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమాలు ఏదొక గ్రామంలో ప్రతిపక్షం జనం తమకు అందని సంక్షేమ పథకాలను జన్మభూమిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాదాము అనుకుంటే తుదిలోనే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అడ్డుకోవడం వలనే జన్మభూమి కార్యక్రమాలు రచ్చ రచ్చగా మార్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి దీనికి నిదర్శనంగా ఇటీవల జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమమే పెదపూడి మండలం పెద్దాడ గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి-మా ఊరు గ్రామ సభ నిర్వహించారు సభకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కర రామారావు హాజరయ్యారు ఎమ్మెల్యే మాట్లాడిన తరువాత బొడ్డు భాస్కర రామారావు మాట్లాడుతూ గతంలో గ్రామంలో మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించినప్పుడు ఒక సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు 40ఏళ్ళు వివిధ పదవులు చేపట్టి ఆ సామాజిక వర్గానికి చెందిన గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ ఎందుకు విమర్శించారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని నిలదీశారు అప్పటికే అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసు వారు భారీగా మోహరించారు భాస్కర రామారావు అడిగిన దానికి సమాధానం చెప్పాలని స్థానికులు అడగగా ఎమ్మెల్యే వర్గీయులు అభివృద్ధి పనులపై మాట్లాడిన అనంతరం సమాధానం చెబుతామని చెప్పడంతో ఇరువర్గాల మధ్య గర్షణ వాతావరణం నెలకొంది దీంతో అప్పటికే అత్యుత్సహంతో ఉన్న పోలీసులు వెంటనే లాఠీలను జలిపించారు జన్మభూమి కార్యక్రమంలో ఉన్న ఇరు వర్గాలతో పాటు తమకు ఉన్న సమస్యలను, అర్హులకు లభించని పథకాలను చెప్పుకోవడానికి వచ్చిన అమాయక ప్రజలపై ఖాకీలు తమ లాఠీని జలిపించడం ఎంత వరకు న్యాయమని ప్రజలు వాపోతున్నారుఈ జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు అడిగే సమస్యలకు అధికారపార్టీప్రజాప్రతినిధులు, అధికారులు, పరిష్కారం చూపకుండా కనీసం సమాధానం చెప్పకుండా ఎందుకు తప్పించుకుంటూ పోలీసులను వాడుకుంటూ తమకు అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులు పెట్టడంతో జన్మభూమి కార్యక్రమాలు రచ్చ రచ్చగా మారుతున్నాయి ప్రజల పై పోలీసులు లాఠీ జలిపించడం ఎంతవరకు సబబో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించాలని ప్రజలు తమ గోడును వెళ్లబుచ్చుకుంటున్నారు

# టీడీపీ వాట్సాప్ గ్రూపులో అసభ్య వీడియోలు

## -అసభ్య వీడియోలను అప్లోడ్ చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్

పెదపూడి:తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గం రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ అధికారికంగా వాట్సాప్ గ్రూపు నిర్వహిస్తున్నారు ఇందులో మహిళా కౌన్సిలర్లతో పాటు తెలుగు మహిళా నేతలు ఇతర పట్టణ ప్రముఖులు నియోజకవర్గ ప్రముఖులు ఈ వాట్సాప్ గ్రూప్ లోనే ఉన్నారు ఇలాంటి గ్రూప్ లో సోమవారం సాయంత్రం మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజు అకౌంట్ నుండి వచ్చిన ఆస్లీల వీడియోలు హల్ చల్ చేస్తున్నాయి మహిళలు ఉన్న ఈ గ్రూపు లో ఇలాంటి పోస్టు పెట్టడం పై తీవ్ర ఆగ్రహనికి గురవుతున్నారు ఇలాంటి వ్యవహారం ఇటీవల నంద్యాలలో జరిగింది అక్కడ కూడా మున్సిపల్ చైర్మన్ అప్పట్లో మున్సిపల్ కౌన్సిలర్లతో ఉన్నటువంటి గ్రూపులో ఇలాంటి వీడియోలు పోస్ట్ చేశారు అప్పట్లో తెలుగుదేశం నేతల మీద వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో కలకలం రేపింది దీనిపై పోలీసు కేసులు కూడా నమోదుచేశారు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ గ్రూపులో తెలుగుదేశం పార్టీకి చెందినటు వంటి నాయకులు మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజు ఇలాంటి పోస్టు పెట్టడం వలన తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు దీనిపై స్పందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు అనుకోకుండా తన పిల్లలు ఈ వీడియోలను పోస్ట్ చేసారు కాబట్టి మన్నించాలి అంటూ ఆయన కూడా దీనికి సమాధానం చెప్పారు ముఖ్యంగా ఒక బాధ్యత కలిగిన పదవిలో ఉండి బాధ్యత కలిగిన నేతగా ఉండి ఇలాంటి అసభ్యకరమైన చిత్రాలను వీడియోలను వాట్సప్ గ్రూపు లో పోస్ట్ చేయడం పైగా ఇది పోస్ట్ చేసింది నేను కాదు పిల్లలు పోస్ట్ చేసారంటూ పిల్లల మీద నెట్టడం ఏ మాత్రం తగదనే రీతిలో చాలా మంది వ్యాఖ్యలు చేస్తున్నారు పెద్దాపురం గౌరవాన్ని పెంచవలిసిన పదవిలో ఉండి ఇలాంటి వీడియోలు ద్వారా ఖ్యాతిని దిగజారుస్తున్నారని ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు టీడీపీ నాయకులలో కూడా అసహనం వ్యక్తం అవుతుంది దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# సేవా శిబిరంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పెదగంట్యాడ: మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల సేవా శిభిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వలంటీర్లు ఆట పాటలతో స్థానికులను అలరించారు. బృందగానాలతో, నృత్యాలతో ఆహుతులను ఆనందింపజేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో' పేదరికంపై గెలుపు' అనే అంశంపై జాతీయ సేవాపథకం ప్రోగ్రాం అధికారిణి వై.అనసూయాదేవి ప్రసంగించారు. ఆదాయ మార్గాల ద్వారా పేదరికాన్ని పారద్రోలవచ్చని, అందుకు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. అందుకు ఉదాహరణగా సత్యంనాదేడ్ల, శివనాడార్, సుందరం పిచ్చై (సత్యం, శివం,సుందరం)ల విజయగాథను వివరిస్తూ వలంటీర్లకు స్పూర్తిని నింపారు. జాతీయ




సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి మాట్లాడుతూ నిర్వహించిన సర్వే ప్రకారం ప్రభుత్వం పనితీరుపై 80శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేసారని అన్నారు. స్వయం సేవా సంఘాలను మరింత బలోపేతం చేయాలని మహిళలు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లభుని చుట్టూ లుకలుకలే...!

## ఎవరు పతితులో తేలాల్సిందే...



పిఠాపురం : శ్రీపాద శ్రీవల్లభ సంస్థానంని రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ స్వాధీన పరచుకున్నప్పటి నుండి దేవస్థానంలో అడుగడుగునా కొత్త విషయాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సంధర్భంగా బుదవారం సాయంత్రం సంస్థానం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ ఈఓ చందక దారబాబు మాట్లాడుతూ గడిచిన వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను భక్తులందరికి తెలియవలసిన అవశ్యకత ఉందని, ప్రసిద్ధిగాంచిన శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క ఆస్తులు సుమారు 100 కోట్లు పైన ఉంటాయనే అంచనా. వివిధ ప్రాంతాలలో ఆస్తులు ఉన్నాయి. శ్రీ పాద శ్రీ వల్లభ సంస్థానం యొక్క కారుడాష్ బోర్డునందు పాదగయ కార్యనిర్వహణాధికారి చందక దారబాబుకు దొరికిన డాక్యుమెంట్లు చూసి అశ్చర్యానికి గురైనట్లు ఆలయ ఈఓ దారబాబు తెలిపారు. ఆ డాక్యుమెంట్లు సారాంశం ఏమంటే శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క మొత్తం ఆస్తులన్నింటిని దస్తావేజు నెం : 11/2017 (పిఠాపురం సబ్ రిజిష్టర్ ఆఫీస్) ద్వారా వీలునామా ద్వారా రెడ్డెం శేషారావు (బాబులు) పేరున వ్రాయించుకోవడం జరిగింది. మరియు సవరణ డాక్యుమెంట్ ద్వారా రెడ్డెం శేషారావు (బాబులు), చక్కా దత్త చలపతిరావు, గ్రంధి సూర్యనారాయణ మూర్తి వీళ్ళందరూ ఏకమై సవరణ డాక్యుమెంట్ నెం : 125/2017 (పిఠాపురం సబ్ రిజిష్టర్ ఆఫీస్) ద్వారా పాత కమిటీ (2016 సంవత్సరమునకు పూర్వపు కమిటీ) చేసిన అవినీతిని, వాళ్ళు వాడుకున్న డబ్బులన్నింటిని వివరించి దానిమీద కూడా సర్వహక్కులు తమవే అని వ్రాయించుకొని, మరియు సేవా ట్రస్ట్ అన్నింటి మీద తమకు మాత్రమే అధికారం ఉండే విధంగా సవరణ డాక్యుంమెంట్ తయారు చేశారు. సంస్థానం గురువుగారు సజ్జనగడ రామస్వామి నిద్రమత్తులో ఉంచి, వారికి ఈ డాక్యుమెంట్ నందు వివరాలు చదివి వినిపించకుండా వేలి ముద్రలు తీసుకొని, శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క దేశవ్యాప్తంగా ఉన్న యావదాస్థిని తనకు చెందే విధంగా సబ్ రిజిష్టర్‌ను బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి, సబ్‌రిజిష్టర్ని దేవాలయానికి తీసుకువచ్చి రెడ్డెం శేషారావు (బాబులు), రెడ్డెం జనార్ధన్ గరువుగారు నిద్ర మత్తులో వేలి ముద్రలు వేయించుకొని సవరణ వీలునామా ద్వారా వ్రాయించుకోవడం జరిగింది. ఈ విషయాలను సబ్ రిజిస్ట్రార్ స్వయంగా వివరించారు. ఈ విషయాన్ని వెంటనే గురువుగారికి చదివి వినిపించగా, వారు ఈ డాక్యుమెంట్ల నందలి విషయాలేవి తనకు తెలియదని చెప్పారు. అందుపై ఈ మొత్తం సమాచారాన్ని దేవదాయ శాఖ అధికారులకు తెలియజేస్తానని వారికి చెప్పగా గురుగు రామస్వామిగారు ఆదేశానుసారం వెంటనే స్థానిక మెజిస్ట్రేట్, పోలీస్ అధికారులకు, సబ్ రిజిస్ట్రార్, ప్రభుత్వ డాక్టరును పిలిపించనాని ఆయన అన్నారు. ఈ వివరాలన్నింటిని నమోదు చేసి, శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క ఆస్థులన్నింటిని దేవదాయ ధర్మదాయశాఖ ఆధీనంలో ఉండే విధంగా గురువుగారి యొక్క వీలునామా/మరణ శాసనం వ్రాయడం జరిగింది. రెడ్డెం శేషారావు కమిటీ యొక్క రిజిస్ట్రేషన్ 2017 ఏప్రియల్ 1వ తేదీనుండి రెన్యువల్ చేయలేదు. ఈ రెన్యువల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు కార్యాలయం, కోర్టులో పెండిగ్‌లో ఉందని, అందుపై ఈ కమిటీకి చట్ట బద్దత లేదని, రెన్యువల్ అవలేదని జిల్లా రిజిస్ట్రార్ తెలియజేశారు. అందుకు సంబంధించిన నకలు కూడా ఇచ్చారు. ఈ కమిటీ నిర్వహించిన సుమారు రూ.9కోట్ల లావాదేవిలకు ఏవిధమైన అధికారత, చట్టబద్దత లేదు. మరియు చట్టరీత్య నేరం. రూ.9కోట్ల లావాదేవీలతో కొంత మొత్తం ఫిక్సడ్ డిపాజిట్ చేసినప్పటికి, మిగిలిన లావాదేవీలకు శ్రీపాద శ్రీవల్లభ సంస్థానాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ స్వాధీన పరుచుకునే నాటికి మండల మేజిస్ట్రేట్, పోలీస్ శాఖ, దేవదాయధర్మదాయ శాఖ పంచనామా సమయంలో (9కోట్లకు సంబంధిచి) ఏ విధమైన బిల్లులుగాని, పద్దులుగాని అందుబాటులో లేవు. ఈ మొత్తానికి అవకతవకలు జరిగినట్లుగా పరిగణించడమైనది. అదే విధంగా ఈ దేవాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పిర్యాధు మేరకు వెలుగులోకి వచ్చిన విషయం గురువుగారు గత కొన్ని సంవత్సరాల నుండి సంతకం చేయలేని పరిస్థితులలో ఉన్నప్పటికి, ఒక యాభై వేల రూపాయల చెక్కు మరియు మరో తొంభై వేల రూపాయల చెక్కులను ఫోర్జరీ చేసి సొమ్ము డ్రా చేసినట్లు తెలియ వచ్చింది. ఇవే కాకుండా ఇంకా ఏమైనా సొమ్ములు డ్రా చేసారా లేదా అన్న విషయంలో విపులంగా విచారణ చేయవలసివుంది. ఈ విషయాలన్ని శ్రీపాద శ్రీవల్లభ సంస్థానంలో పనిచేస్తున్న సిబ్బంది ఇచ్చిన సమాచారం. ఈ విధంగా 1998 నుండి కూడా అవకతవకలతో స్వలాభానికి తప్ప, భక్తుల సౌకర్యార్థంగాని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కమిటీలు పని చేసిన ధాఖలాలు లేవు. కావున అప్పటి కమిటీ యొక్క లావాదేవీలు, మరియు ఇప్పటి కమిటీ యొక్క లావాదేవీలు క్షణంగా విచారించి, తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడానికి వెనుకాడమని తెలియజేస్తున్నాము. ముఖ్యంగా గురువుగారిని గత తొమ్మిది నెలల నుండి భక్తులెవరిని కలవనీయకుండా, వీళ్ళ బంధిఖానాలో పెట్టుకోవడం జరిగింది. ఈ రోజు గురువుగారు చాలా సంతోషంగా ప్రతీరోజు కూడా భక్తులతో మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో వీల్ ఛైర్ మీద తిరుగుతున్నారు. ఈ సంస్థానాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ పరం చేసే సంధర్భంలో గురువుగారు ఒక విషయం కోరారు.


ప్రస్తుతం దేవాలయంలో ఏవిధంగానైతే సాంప్రాదాయ బద్దంగా మహాసంస్థానం కార్యక్రమాలు జరగాలని, అదే విధంగా వైద్య, మహిళాభివృద్ధికి సంబంధించి అందరికిఉపయోగపడే విధంగా శ్రీపాద శ్రీవల్లభ సేవా ట్రస్ట్ దేవదాయ ధర్మదాయ శాఖ ద్వారా జరపాలని కోరారు. గురువుగారి మరణానంతరం కూడా ఇక్కడే వారిని మహానిర్యాణం (సమాధి) చెందించి, దత్త సాంప్రాదాయం ప్రకారం పూజాది క్రతువులు జరపాలని అయన నూతనంగా వ్రాసిన వీలునామా సారాంశం. ఇవన్నీ కూడా దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ వార్కి నివేదిక ఇవ్వనున్నట్లు ఈ సంధర్భంగా ఈఓ దారబాబు తెలిపారు. ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ అవసరమైన విజిలెన్స్ విచారణ చేయించి, సమగ్రంగా అవినీతి ఏ స్థాయిలో జరిగింది, అందుకు పాల్పడిన వారు ఎవరెవరు అనే విషయాన్ని పరిశీస్తాం అన్నారు. అవినితీ జరిగిందనడానికి ఒకటే ఉదాహరణ ఏకంగా మొత్తం శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క దేశవ్యాప్తాంగా ఉన్న మొత్తం ఆస్థిపాస్థులను రెడ్డెం శేషారావు (బాబులు) మరియు ఇతర వ్యక్తులు స్వాధీన పరుచుకోవడానికి వీలునామా వ్రాయించుకోవడమే నిదర్శనమన్నారు.

శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం యొక్క బెంగుళూరులోని ఆస్థులను ఈ కమిటీ సభ్యులు ఒకటికి రెండు సార్లు పర్యటించి అక్కడ వాళ్ళతో కలిసి ఒక కమిటీ ఏర్పడాలని, అక్కడి భవనాన్ని తొలగించినట్లు సిబ్బంది ద్వారా తెలుసుకున్నామన్నారు. ఏదీ ఏమైనప్పటికీ సంస్థానంలో జరిగిన అవినీతిలో ఎంతటి వారున్నా నుపక్షిచేందిలేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయించాలని, అలాగే అవినీతికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాదగయ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్, మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్నా, గుడా డైరెక్టర్ పిల్లి రవి, ఆలయ సిబ్బంది, పురప్రజలు పాల్గొన్నారు.

# చిత్రభాను

# సినిమావాళ్లందరూ రాజకీయాల్లో రాణించలేరు!

**సినిమా అనేది బహుళ ప్రచార సాధనం, సకల కళలకు నిలయం. సామాన్యుడికి ఆనందాన్ని పంచే మలయ పవనం. ఆలోచనను రేకెత్తించే, మన సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే నందనవనం సినిమా అన్నారు బాలకృష్ణ. ఆయన అభినయకౌశలం గురించి ఎంత చెప్పినా చర్వితచర్వణమే అవుతుంది. సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో పాత్రలకు తనదైన విలక్షణ అభినయంతో ప్రాణప్రతిష్ఠ చేశారాయన. బాక్సాఫీస్ బొనాంజగా అభిమానుల నీరాజనాలందుకున్నారు. గత ఏడాది గౌతమిపుత్ర శాతకర్ణి చిత్రంతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్న ఆయన తాజాగా జై సింహాగా ప్రేక్షకులముందుకొస్తున్నారు. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలకానుంది. ఈ సందర్భంగా బాలకృష్ణ తన అంతరంగాన్ని ఆవిష్కరించారు.**



**జైసింహా ఎలా ఉండబోతున్నది. ఫలితం గురించి మీ అంచనాలు ఎలా ఉన్నాయి?**

-పుట్టిన బిడ్డను ప్రేమించినట్లుగానే చేస్తున్న సినిమాపై ప్రతి ఒక్కరికి ఇష్టమే ఉంటుంది. పైసా వసూల్ తర్వాత నేను చేసిన సినిమా ఇది. నటీనటుల పనితీరు, సాంకేతిక నిపుణుల ప్రతిభకు సమిష్టి కృషి తోడవ్వడంతో బ్రహ్మాండంగా వచ్చింది. ఈ సినిమాలో కొత్త బాలకృష?ను చూస్తారు.

**కథాపరంగా ఈ సినిమాకున్న ప్రత్యేకత ఏమిటి?**

-రత్నం చెప్పిన కథ నన్ను బాగా ఆకట్టుకుంది. కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో సినిమా చేయాలని కల్యాణ్, నేను అనుకున్నాం. కేవలం కుటుంబ కథలతోనే కాకుండా మాస్ కథాంశాలతో అదుతేమైన సినిమాలు చేశారు రవికుమార్. రజనీకాంత్‌తో ముత్తు, నరసింహా, కమల్‌హాసన్‌తో దశావతారం, మన్మథబాణం లాంటి చక్కటి సినిమాలు చేశారు. ఈ సినిమా ద్వారా రవికుమార్‌తో పని చేయాలనే నా ఎనిమిదేళ్ల కల నెరవేరింది.

**ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కథలతో సినిమాలు చేయడం మీకెలా సాధ్యమయింది?**

-ఒక హీరోతో చేసిన సినిమా హిట్టయితే వరుసగా అతడితో దర్శకులు పది సినిమాలు చేస్తుంటారు. అదే దర్శకులు చేస్తున్న తప్పు. దర్శకులందరితో ఇదే విషయాన్ని చెబుతుంటాను. పదిరకాల సినిమాలు చేసినప్పుడే పరిణితి వస్తుంది. నటుడిగా శ్రీరామరాజ్యం, గౌతమిపుత్రశాతకరి?, పైసా వసూల్ అంతకుముందు సమరసింహారెడ్డి, నరసింహానాయుడు.. ఇలా ప్రతి సినిమా విభిన్నంగా ఉంటుంది. కొన్ని సార్లు దర్శకులు ఒక్కరే అయినా భిన్న నేపథ్యాలతో వైవిధ్యంగా సినిమాలు చేశాను. దర్శకులే వైవిధ్యత కోసం ప్రయత్నాలు చేయాలి. లేదంటే నటులే ముందుకు రావాలి. కొత్త నటీనటులతో సినిమాలు చేస్తున్నప్పుడు దర్శకులు పరిధులు దాటి ఆలోచిస్తుంటారు. అప్పుడే అదుతేలు సృష్టించవచ్చు. మనల్ని ప్రజలు మర్చిపోకుండా మంచి సినిమాలు చేయాలి. నటుడిగా అది మన ధర్మం. సినిమా అనేది బహుళ ప్రచార సాధనం, సకల కళలకు నిలయం. సామాన్యుడికి ఆనందాన్ని పంచే మలయ పవనం. ఆలోచనను రేకెత్తించే, మన సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే నందనవనం సినిమా. కళామతల్లి ఇచ్చిన అవకాశానికి బావిలో కప్పలా పరిమితులు విధించుకోకూడదు. అనుమానాలతో ఏదో చేయాలనే ఆలోచనలతో సినిమాలు చేయకూడదు. నమ్మకంతో ప్రయత్నాలు చేయాలి.

**వంద సినిమాలు చేసిన తర్వాత కొత్త కథలు, పాత్రలు కోసం తపిస్తుంటారని చెబుతుంటారు. మూసధోరణిలో కథలు వస్తే తిరస్కరించిన సందరాలు ఉన్నాయా?**

-అలాంటివి ఉన్నాయి. కొందరు దర్శకులు భారమంతా మాపై వదిలేయండి అని చెబుతుంటారు. కొందరిని పూర్తిగా నమ్ముతాను. మరికొందరికి అవసరం మేరకు సలహాలు ఇస్తుంటాను.

**ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలకు ప్రాధాన్యతనిచ్చే అతి కొద్దిమంది హీరోల్లో మీరు ఒకరు. వారి అభిరుచుల్ని గౌరవిస్తూ మీరు ఇప్పటికి సినిమాలు చేస్తుంటారు?**

-నిర్మాతలు పదికాలాల పాటు వర్థిల్లాలి.. సినిమాలు తీయాలన్నదే నా సిద్ధాంతం. ప్రస్తుతం కొందమంది నిర్మాతలు ఇండస్ట్రీలో మేము తప్ప వేరెవరు లేరనే ధోరణిలో వున్నారు. అది సమంజసం కాదు. అలాంటి వారిని దగ్గరకు రానివ్వను. ఓసారి ఒక పెద్ద బడ్జెట్ సినిమా మా సొంత సంస్థలో నిర్మించిన చిత్రానికి పోటీగా వచ్చింది. మాదేమో మామూలు సినిమా. అవతల వైపేమో భారీ బడ్జెట్ చిత్రం. దాంతో మా చిత్రాన్ని రిలీజ్ చేయాలా? వద్దా? అని ఆలోచించాము. చివరకు ఆ సినిమా విడుదలై రెండు ఆటలు కూడా ఆడలేదు. మా సినిమా సిల్వర్‌జూబ్లీ ఆడింది. ఆ చిత్ర నిర్మాత నాతో మీకెంతో ధైర్యం వుంది. మాతో పోటీగా వచ్చారు అని అన్నారు. తన సినిమా ఫెయిల్ ఎందుకయిందో చెప్పమని అడిగారు. కథాబలానికి అనుగుణంగా తారాగణం కుదరలేదు కాబట్టి సినిమా పరాజయం పాలైందని చెప్పాను. ఇప్పటి హీరోలు ఈరోజు కోసమే బ్రతుకుతున్నారు. దీరెకాలికంగా ఆలోచించడం లేదు. పాశ్చాత్య ప్రభావం ఎక్కువగా వుంటున్నది. రేపు వుంటాయో లేదో అనే స్థాయిలో బ్రతుకుతున్నారు.

**సినిమా పరిశ్రమలో మీలా ముక్కుసూటి తత్వం కొందమందికే వుంటుంది కదా? రాజకీయాల్లో కూడా మీరు అలాగే వుంటారంటారు?**

-రాజకీయాల్లో ముక్కుసూటితనం మాకే చెల్లుతుంది. నా దృష్టిలో సినిమా నటులందరూ రాజకీయాల్లో రాణించలేరు. ఎంతోమంది రాజకీయాల్లోకి వస్తే ఎలా వుంటుందోనని నాతో అనేవారు. నేను వద్దని వారించేవాణి?. అందరూ నాన్నగారిలా రాజకీయాల్లో విజయం సాధించలేరు. ఇక ముక్కుసూటితనమనేది సమాజంలో ప్రయోజనకరంగా వుంటుంది. వ్యక్తిత్వాన్ని మరింత ఇనుమడింపచేస్తుంది. కొన్ని సమస్యల్ని నేను కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన సందరాల్లో నా వ్యవహారశైలి చూసిన అక్కడివారు మీరు కూడా మీ నాన్నగారిలా చండశాసనుడే అని చమత్కరించారు. ఏదైనా అనుకుంటే అయిపోవాలంతే. ప్రజలకు మేలు చేద్దామని రాజకీయాల్లోకి వచ్చాం. అధికారం కోసం కాదు. ప్రజాసేవే మా లక్ష్యం.

**మోక్షజ్ఞను హీరోగా ఎప్పుడు పరిచయం చేయబోతున్నారు?**

-మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం ఈ ఏడాదే వుంటుంది. ఆగస్టు లేదా సెప్టెంబర్ తరువాత సినిమా వుంటుందనుకుంటున్నాను.

**ఖాళీ సమయాల్లో మీ మనవడు దేవాన్షుతో కాలక్షేపం చేస్తారా?**

-దేవాన్ష విషయంలో వాళ్ల తాత నుంచి చాలా కైంప్లెంట్స్ వస్తున్నాయి. అంతా మీ అవేశమే వచ్చిందని అంటుంటారు. వాడు అనుకున్నది జరగ లేదంటే చేతిలో ఏది వుంటే అది విసిరేస్తుంటాడు. వాళ్ల తాత దేవాన్ష అల్లరిని ఎంత సంస్కరించాలనుకుంటుంటాడో నేను అంతగా చెడగొడుతుంటాను (నవ్వుతూ). బాధ్యతగా వుండాలని ఈ వయసు నుంచే వాడికి చెబుతుంటారాయన. నేను మాత్రం ఈ వయసు నుంచే వాడికి సమాజం అంటూ అన్నీ నేర్పిస్తున్నారు. కుటుంబం, పిల్లలు అంటే కాస్త సరదా వుండాలి అని చెబుతుంటాను. నేను బిగ్గరగా మాట్లాడితే దేవాన్ష నన్ను పరీక్షగా చూస్తూ నన్ను గోల తాత అని పిలుస్తుంటాడు.

ఎవరు నా పేరు అడిగినా గోల తాత లేదా శాతకరి? అని చెబుతుంటాడు. ఇప్పటికీ నా అసలు పేరేంటో వాడికి తెలియదు.

**రజనీకాంత్, కమల్‌హాసన్ కూడా రాజకీయాల్లోకి వస్తామంటున్నారు కదా?**

-రాజకీయాల్లో ఏం చేసినా టైమింగ్ ముఖ్యం. రైట్ టైమ్‌లో రావాలి. సినిమా పరిశ్రమలో ఓ ధోరణి వుంటుంది. కొంతమంది పక్కనుండి మసిపూసి మారేడికాయ చేసినట్లు చప్పట్లు కొడతారు. దాంతో క్షణికావేశంలో ఏదో అయిపోతుందనుకుంటారు.

**మీ నాన్నగారి బయోపిక్ తరువాత ఎవరితో సినిమా చేయబోతున్నారు?**

-ఆగస్టు నుంచి బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ సినిమా వుంటుంది.

**మీ నాన్నగారి బయోపిక్‌లో నటించబోతున్నారు. మీ కెరీర్‌లోనే ప్రతిష్ఠాత్మకమైన సినిమా. ఎలా వుండబోతున్నది?**

-స్క్రిప్ట్ బ్రహ్మాండంగా వస్తున్నది. నాన్నగారి జీవితంలో జరిగిన అనూహ్య పరిణామాలను నేపథ్యంగా తీసుకుని సినిమా చేస్తున్నాను. ఇందులో అందరికి తెలిసిన విషయాలతో పాటు తెలియని అంశాల్ని మేళవించి బయోపిక్‌ను రూపొందిస్తున్నాం. దీనితోపాటు నాన్నగారిచ్చిన సందేశాన్ని కూడా అందించబోతున్నాం.

భావితరాలు ఆయన్ని ఎలా గుర్తుపెట్టుకోవాలి? ఎందుకు ఆయన నడిచిన మార్గాన్ని అనుసరించాలి? అనే విషయాల్ని ప్రధానంగా చర్చిస్తూ బయోపిక్‌ను తెరపైకి తీసుకురావాలనుకుంటున్నాం. సమయం చిక్కినప్పుడల్లా వెళ్లి కథాచర్చల్లో పాల్గొంటున్నాను. సినిమా ఖచ్చితంగా కమర్షియల్ పంథాలోనే సాగుతుంది. నేను నాన్నగారి పాత్రలో నటించబోతుండటం నాకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది.

**గతంతో పోలిస్తే ప్రస్తుతం సినిమాలు వారం నుంచి పది రోజులు మాత్రమే ఆడే పరిస్థితి. అందుకే వసూళ్ల విషయంలో పోటీ పడుతున్నారు. ఈ అంశాలను మీరు కూడా పరిగణనలోకి తీసుకుంటారా?**

-నా రూటు వేరు. అందుకే ఇలాంటి అంశాల్ని పెద్దగా పట్టించుకోను. నేను ఇండస్ట్రీని మార్చలేను. చిత్రపరిశ్రమ బాగుండాలని, మరింత కాలం మనుగడ సాగించాలంటే ఎవరికి వారు తమని తాము సంస్కరించుకోవాలి.

నా విషయం వరకు వస్తే నా వరకు నేను ఏం చేయాలో అదే చేస్తాను. ఈ రోజుల్లో ఎవరికి మంచి చెప్పినా దాన్ని పాటించే పరిస్థితి లేదు. అలాంటప్పుడు మరొకరికి మంచి చెప్పాలని ప్రయత్నించడం వృథా అని నా అభిప్రాయం.

---

**కొన్ని కాంబినేషన్లకు పరిచయాలు.. ఉపోద్ఘాతాలు అక్కర్లేదు. అలాంటి వాళ్లలో పవన్‌కల్యాణ్-త్రివిక్రమ్ ముందు వరుసలో ఉంటారు. వారిద్దరూ కలిసి ఓ సినిమా చేస్తున్నారంటేనే అంచనాలను అందుకోవడం కష్టం. ఈ విషయాన్ని 'జల్సా', 'అత్తారింటికి దారేది' నిరూపించాయి. ఇప్పుడు 'అజ్ఞాతవాసి'తో మరోసారి తమ సత్తా చాటేందుకు వచ్చారు. అంతేకాదు ఇది పవన్ నటించిన 25వ చిత్రం కూడా కావడం మరో విశేషం. టీజర్‌ను చూసి క్లాసికల్ మూవీ అనుకున్న వారికి ట్రైలర్‌లో 'ఓ మినీ యుద్ధమే' చూపించి సినిమాపై అంచనాలను రెట్టింపు చేశారు. మరి సంక్రాంతి బరిలో దిగిన 'అజ్ఞాతవాసి' కథేంటి? పవన్-త్రివిక్రమ్ కాంబినేషన్ హ్యాట్రిక్ కొట్టిందా?**




కథేంటంటే: ప్రముఖ వ్యాపారవేత్త, ఏబీ గ్రూప్ అధినేత గోవింద భార్గవ్ అలియాస్ విందా(బొమన్‌ఇరానీ), అతని కుమారుడిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేస్తారు. తనకు వారసులు లేరని అనుకోకుండా విందా భార్య ఇంద్రాణి(ఖుష్బూ) కంపెనీ వ్యవహారాలు చూసుకునేందుకు ఓ యువకుడిని (పవన్‌కల్యాణ్) అసోం నుంచి పిలిపిస్తుంది. అతను బాలసుబ్రహ్మణ్యం పేరుతో ఏబీ గ్రూప్‌లో పర్సనల్ మేనేజర్‌గా చేరతాడు. కంపెనీ వ్యవహారాలు చూసుకుంటూ విందా హత్యలకు కారకులైన వారి కోసం అన్వేషిస్తుంటాడు. మరి ఆ హత్యలు చేసింది ఎవరు? ఎందుకు చేశారు? ఇందులో సీతారామ్(ఆది పినిశెట్టి) పాత్ర ఏంటి? అసలు అసోం నుంచి వచ్చింది నిజంగా బాల సుబ్రహ్మణ్యమేనా? 'అజ్ఞాతవాసి'గా అతను ఎందుకు వచ్చాడు? బాల సుబ్రహ్మణ్యంగా వచ్చిన వ్యక్తి అభిషిక్త భార్గవ ఎలా అయ్యాడు? అతనికి విందా కుటుంబానికి సంబంధం ఏంటి?

ఎలా ఉందంటే: 'అజ్ఞాతవాసి' నూటికి నూరుపాళ్లు పవన్-త్రివిక్రమ్ కాంబో మూవీ. అందులో ఎలాంటి సందేహం లేదు. కార్పొరేట్ వ్యవహారాలు, అందులో ఒకరిపై ఒకరి ఆధిపత్య పోరు.. ఎత్తులు, పైఎత్తులు మొదలైన అంశాల చుట్టూ ప్రధానంగా ఈ కథ నడుస్తుంది. చదరంగం లాంటి అందులో ఎవరు విజేతగా నిలిచారన్నది ఈ కథలో ప్రధాన ఎలిమెంట్. దర్శకుడు కథను నడిపించేందుకు పురాణ, ఇతిహాసాల్లోని అంశాలను నేపథ్యంగా తీసుకున్నాడు. 'నకుల ధర్మం' ప్రస్తావన అందులోని భాగమే. కూర్చునే కుర్చీ తయారవడానికి జరిగే పోరాటం గురించి తొలి సన్నివేశాల్లో కథానాయకుడు చెప్పటం బట్టి.. కథ అంతా ఒక పోరాటం దిశగా సాగుతుందని అర్థం చేసుకోవచ్చు. ఈ పోరాటానికి కుటుంబ బంధాలు, పిట్ట కథల్లాంటి ప్రేమ వ్యవహారం, కొన్ని వినోద సన్నివేశాలను అతికించుకుంటూ వెళ్లాడు దర్శకుడు.

దీంతో కథను నెమ్మదిగా ప్రారంభించి విరామ సన్నివేశాలు వచ్చే సమాయానికి పలు చిక్కు ముడులను పెట్టి ప్రేక్షకుడిలో ఉత్కంఠ రేకెత్తించాడు. అక్కడి నుంచే అసలు కథ మొదలవుతుంది. హత్యలకు కారణమెవరో తెలుసుకున్న బాల సుబ్రహ్మణ్యం వారిని ఏ విధంగా మట్టుబెట్టాడన్నది ద్వితీయార్థం. ఇంటర్వెల్ ముందు వచ్చే ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంలో పవన్ ఎంట్రీ ఆకట్టుకుంటుంది. విందాను హత్య చేసి, అతని వ్యాపార సామ్రాజ్యాన్ని కూల్చలనుకున్నది ఎవరు? అనే అంశం చుట్టూ ద్వితీయార్థం నడిచింది. ఈ క్రమంలో కథానాయకుడు ఎదుర్కొన్న పరిస్థితులను చూపించాడు దర్శకుడు. దీంతో పాటు విందా కంపెనీలో శర్మ(మురళీశర్మ) వర్మ(రావురమేష్)ల పాత్రలతో హాస్యాన్ని పండించే ప్రయత్నం చేశాడు. త్రివిక్రమ్ శైలి కామెడీ అందరికీ నవ్వులు పంచుతుంది. ఆయా సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. పతాక సన్నివేశాలను తనదైన మార్కు జోడించి తీర్చిదిద్దాడు త్రివిక్రమ్. పవన్ పాడిన 'కొడకా కోటేశ్వరరావు' నవ్వుల పువ్వులు పూయిస్తుంది.

ఎవరెలా చేశారంటే: ఇది పూర్తిగా కథానాయకుడి చుట్టూ తిరిగే కథ. బాలసుబ్రహ్మణ్యం, అభిషిక్త భార్గవగా పవన్ తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. డైలాగులు, యాక్షన్ సన్నివేశాల్లో పవన్ మార్కు కనపడుతుంది. 'స్టాలిన్' తర్వాత ఖుష్బూకు మరో మంచి పాత్ర దక్కింది. ద్వితీయార్థంలో ముఖ్యంగా పతాక సన్నివేశాల్లో ఆమె నటన ఆకట్టుకుంటుంది. మురళీశర్మ, రావు రమేష్‌లు వినోదానికే పరిమితమయ్యారు. కథానాయికల పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం లేదు. అయితే అందంగా కనిపించారు. ఆది పినిశెట్టి నటన పర్వాలేదనపిస్తుంది. కథానాయకుడి స్థాయికి తగ్గట్టు ప్రతినాయకుడి పాత్రను తీర్చిదిద్ది ఉంటే ఇంకా బాగుండేది. రాముడిలాంటి వ్యక్తిత్వం ఉన్న కథానాయకుడి పాత్ర ఎలివేట్ కావాలంటే రావణాసురుడి వంటి బలమైన ప్రతినాయకుడు ఉండి తీరాలి.

ఆ లోటు ఇందులో కనిపిస్తుంది. ప్రతినాయకుడైన సీతారామ్ పాత్రను మరింత బలంగా తీర్చిదిద్ది ఉంటే అభిషిక్త భార్గవ పాత్ర ఇంకాస్త ఎలివేట్ అయ్యేది.

**సాంకేతికంగా..**

సంగీత దర్శకుడిగా తెలుగులో అనిరుధ్ తొలి సినిమా అయిన 'అజ్ఞాతవాసి' గ్రాండ్ లాంచ్ అనే చెప్పాలి. చక్కని పాటలను అందించాడు. నేపథ్య సంగీతం పర్వాలేదు. అక్కడక్కడా మెరుపులు కనిపిస్తాయి. వి.మణికందన్ కెమెరా పనితనం బాగుంది. పవన్‌కల్యాణ్ పరిచయ సన్నివేశం సినిమాకు ప్రధాన ఆకర్షణ.

యాక్షన్ సన్నివేశాలను ముఖ్యంగా బల్గేరియాలో ఛేజింగ్ సన్నివేశాలను చిత్రీకరించిన విధానం బాగుంది. 'మాటల మాంత్రికుడి'గా పేరు తెచ్చుకున్న దర్శకుడు త్రివిక్రమ్ మరోసారి తన మార్కును చూపించాడు.

అయితే దర్శకుడి కన్నా త్రివిక్రమ్‌లోని రచయితకు ఎక్కువ మార్కులు పడతాయి. ఇక శర్మ-వర్మ సంభాషణల్లో త్రివిక్రమ్ శైలి హాస్యం నూటికి నూరు పాళ్లు కనిపిస్తుంది.


ప్రథమార్ధంలో వచ్చే డైలాగుల్లో డెప్త్ ఉంది. 'విచ్చలవిడిగా నరికేస్తే హింస... విచక్షణతో నరికేస్తే ధర్మం' వంటి డైలాగ్‌లు ఆకట్టుకుంటాయి.

అయితే కథ, కథనాలపై మరింత దృష్టి పెడితే బాగుండేది. పవన్-త్రివిక్రమ్ హిట్ కాంబినేషన్ కావడంతో నిర్మాత ఎక్కడా రాజీపడలేదు. ప్రతీ సన్నివేశంలో రిచ్‌నెస్ కనిపిస్తుంది. నిర్మాణ విలువలు బాగున్నాయి.



శ్రీయ న్యూలుక్

# బీసీసీఐ పంపిస్తానంటే.. మేనేజ్‌మెంట్ వద్దంది




ముంబయి: శ్రీలంకతో టెస్టు సిరీస్ అనంతరం మురళీ విజయ్, రహానె, పుజారాను ముందుగానే దక్షిణాఫ్రికా పంపిద్దామనుకుంది బీసీసీఐ. ఇదే ప్రతిపాదనను టీమ్ మేనేజ్‌మెంట్ వద్ద ప్రస్తావించగా వారు నో చెప్పారట. కొందరు ఆటగాళ్లు ముందుగానే అక్కడికి వెళ్తే ప్రాక్టీస్‌తో పాటు వాతావరణ పరిస్థితులకు వారు అలవాటు పడతారని బీసీసీఐ సూచించిందట.

కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ వద్దనడంతో ఇక చేసేది ఏమీ లేక బీసీసీఐ వెనక్కి తగ్గింది.

కేప్‌టౌన్ టెస్టులో భారత్ పరాజయం పాలవ్వడంతో ఒక్కో డొల్లతనం బయటపడుతోంది. రహానె, రాహుల్‌ని కాదని ధావన్, రోహిత్‌కు తుది జట్టులో స్థానం కల్పించడంపై ఇప్పటికే పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీసీసీఐ కూడా నోరు విప్పింది.

డిసెంబరు 27న కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా సఫారీ పర్యటనకు బయల్దేరిన సంగతి తెలిసిందే. ఐతే 27 కంటే ముందే బీసీసీఐ పలువురు ఆటగాళ్లను ముందుగానే దక్షిణాఫ్రికా పంపిద్దామన్న ప్రతిపాదనను టీమ్ మేనేజ్‌మెంట్ ముందు ఉంచిందట.

శ్రీలంకతో వన్డే, టీ20 సిరీస్‌లతో పాటు దేశవాళీ మ్యాచుల్లో పాల్గొనని రహానె, పుజారా, మురళీ విజయ్‌ను ముందుగానే దక్షిణాఫ్రికా పంపిస్తామని టీమ్ మేనేజ్‌మెంట్‌ను కోరాం. ఆ ఖర్చులన్నీ బీసీసీఐ భరిస్తుందని కూడా చెప్పాం. కానీ, వారు వద్దన్నారు. గతంలో భారత్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు సచిన్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ ముందుగానే వెళ్లేవారు. వీరి కోసం బీసీసీఐ ప్రత్యేకంగా ప్రాక్టీస్ గేమ్స్ కూడా సిద్ధం చేసేది. అని ఓ బీసీసీఐ అధికారి తెలిపారు.

రాహుల్ ద్రవిడ్ కోరిక మేరకు ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో పాల్గొనేందుకు పృథ్వీ షా నేతృత్వంలోని భారత జట్టును ముందుగానే పంపించాం. అక్కడ స్థానిక జట్లతో ప్రాక్టీస్ మ్యాచులు కూడా ఆడించాం అని ఆ అధికారి వివరించారు.

# స్కీయింగ్‌లో భారత్‌కు తొలి పతకం



దిల్లీ: అంతర్జాతీయ వేదికపై భారత్ మరోసారి సత్తా చాటింది. స్కీయింగ్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించి చరిత్ర సృష్టించింది హిమాచల్‌ప్రదేశ్‌లోని మనాలికి చెందిన 21 ఏళ్ల ఆంచల్ ఠాకూర్. టర్కీలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డీ స్కీ (ఎఫ్ఐఎస్) ఆధ్వర్యంలో ఆల్పైన్ ఎజ్డర్ 3200 కప్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో భాగంగా స్లాలోమ్ రేస్ కేటగిరీలో పాల్గొన్న ఆంచల్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. స్కీయింగ్‌లో భారత్ పతకం సాధించడం ఇదే తొలిసారి.

ఈ సందర్భంగా ఆంచల్ తన ట్విటర్ ద్వారా పతకం గెలిచిన ఫొటోలను పంచుకుంది. చివరిగా ఊహించనిది జరిగింది. ఇది నా తొలి అంతర్జాతీయ పతకం. టర్కీలో ఎఫ్ఐఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో మంచి ప్రదర్శన చేశాను అని పేర్కొన్న ఆంచల్.. వన్ హిమాచల్, హిమాలయన్ గర్ల్స్ అని హ్యాష్ ట్యాగ్‌లు పెట్టింది.

కేంద్ర క్రీడల మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ట్విటర్ ద్వారా ఆంచల్‌కు అభినందనలు తెలిపారు. టర్కీలో నిర్వహించిన ఎఫ్ఐఎస్ ఇంటర్నేషనల్ స్కీయింగ్ పోటీల్లో కాంస్యం గెలిచిన ఆంచల్ ఠాకూర్‌కు అభినందనలు. స్కీయింగ్ విభాగంలో భారత్ పతకాల ఖాతాను తెరిచింది అని పేర్కొన్నారు. ఆంచల్ స్కీయింగ్‌ను మొదట తన తండ్రి నుంచే నేర్చుకుంది. ఆ తర్వాత మాజీ ఒలింపిక్ పతక విజేత హీరా లాల్ వద్ద శిక్షణ పొందుతోంది.

ఈ సందర్భంగా ఆంచల్ తండ్రి రోషన్ మాట్లాడుతూ.. ఈవెంట్ అనంతరం ఆంచల్ నాకు వాట్సాప్ ద్వారా వీడియో కాల్ చేసి పతకాన్ని చూపించింది. ఎఫ్ఐఎస్ ఈవెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులందరికి ఇచ్చే ప్రోత్సాహక పతకం అని అనుకున్నాను. కానీ, ఆమె తాను కాంస్య పతకం గెలిచినట్లు చెప్పింది. చాలా ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు.



## ఏయూ నాన్ టీచింగ్ సిబ్బంది రెగ్యులరైజేషన్‌పై

# మంత్రి గంటా సమావేశం

### వైస్‌ఛాన్సలర్‌కు మంత్రి గంటా సూచన

ఆంధ్రా యూనివర్శిటీః గౌరవ విద్యా శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు ఆంధ్రా విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది సమస్యలపై వైస్ ఛాన్సలర్‌తో సమావేశమయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అనేక మంది సిబ్బంది ఎటువంటి రెగ్యులరైజేషన్ లేకుండా రోజువారీ కాంట్రాక్టు, ఎన్ఎంఆర్ ప్రాతిపదికన పని చేస్తున్నారు.

వీరిలో అనేకమంది 15 సంవత్సరాలకు పైబడి ఒకే హవాలో పని చేస్తే ఎటువంటి రెగ్యులరైజేషన్‌లు లేకుండా అసంతృప్తితో పని చేస్తున్నారు.

వీరి సమస్యలను అన్ని విధాలా నివృత్తి చేసి వాటి సాధనా మార్గాలకై వైస్ ఛాన్సలర్‌కు మంత్రి కొన్ని సూచనలు చేశారు.

ఇసి సభ్యులు మరియు ఎపిఎస్‌సిహెచ్ మాజీ వైస్ చైర్మన్ సోమ్‌నాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ ప్రవేశాలపై గీతం అవగాహన సదస్సు



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్ లతో పాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్), 17ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి,ఎమ్ఆర్క్ కోర్సులకు వచ్చే ఏడాది నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష పై గీతం అడ్మిషన్ల విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులకు అడ్మిషన్ల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఇంజనీరింగ్ ప్రవేశ వివరాలను తెలియజేశారు. ఈ ఏడాది గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏప్రియల్ 11వ తేది నుంచి 26వ తేది వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంలో గత10 సంవత్సరాలుగా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయానిదేనని తెలిపారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన వారం రోజులలో అంటే ఏప్రియల్ 30 వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్-2018 రాయవలసి ఉంటుందన్నారు. గ్యాట్-2018 ప్రవేశ పరీక్షకు సంభందించిన ధరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని వైస్-ఛాన్సలర్ పేర్కొన్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరిక్షకు ఆన్‌లైన్‌లో www.gitam.edu ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తి చేసిన ధరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు లభించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వెల్లడించారు. గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో ప్రతిభ ఆదారంగా భర్తి చేస్తామన్నారు.

గీతం ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులలో ప్రతిభ గలవారిని మొదటి సెమిస్టర్ మార్కుల ఆధారంగా ఎంపిక చేసి వారికి మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తామని, ఎమ్‌టెక్ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం స్కాలర్‌షిప్‌లను, రెండవ సంవత్సరం టీచింగ్ అసిస్టెంట్‌షిప్ లను ప్రతిభ ఆధారంగా అందజేస్తామన్నారు. బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్లు తెలిపారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్‌మార్కెట్లు




ముంబయి: దేశీయ మార్కెట్లు స్తబ్దుగా సాగాయి. ఈ వారంలో వెలువడనున్న కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు అంతర్జాతీయంగానూ ఎలాంటి కీలక పరిణామాలు లేక పోవడంతో సూచీలు ఆద్యంతం అంతంత మాత్రంగానే సాగాయి. అయితే వరుస రికార్డులను నిలుపులేకపోయాయి. పడుతూ లేస్తూ చివరకు అత్యల్ప నష్టాలను నమోదుచేశాయి. బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 10 పాయింట్లు కోల్పోయి 34,433 వద్ద, నిఫ్టీ 5 పాయింట్ల నష్టంతో 10,632 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.70గా కొనసాగుతోంది.

ఎన్ఎస్ఈలో టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్‌మహింద్రా, కోల్‌ఇండియా షేర్లు లాభపడగా.. యూపీఎల్ లిమిటెడ్, ఐషర్ మోటార్స్, ఎన్టీపీసీ, డాక్టర్ రెడ్డీస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ల ఆధునీకరణ

### ఆరోగ్యమంత్రుల సమావేశంలో మంత్రి మల్లాడి



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లలో హోమియో వైద్యం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సబ్ సెంటర్లను ఆధునీకరణ వెల్‌నెస్ సెంటర్లగా ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా నేతృత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులతో సమావేశం జరిగింది. సమావేశంలో పుదుచ్చేరికి సంబంధించిన పలు అంశాలను వివరించినట్లు చెప్పారు. పుదుచ్చేరి రాష్ట్రంలో ఉన్న 42 ప్రైమరీ హెల్త్ సెంటర్లలో హోమియోపతి వైద్యం కూడా అందుబాటులోకి తీసుకు రానున్నామన్నారు. వీటిలో అందుబాటులో హోమియోపతి వైద్యులు, సిబ్బందిని ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం భారతీయ సంస్కృతి సాంప్రదాయం



గాజువాక: భిన్నత్వంలో ఏకత్వం సాధిస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి పేర్కొన్నారు. జీవీయంసీ 44వ వార్డు జ్ఞానాపురంలో సంక్రాంతి సందర్భంగా వార్డు అధ్యక్షుడు వంకా సంజీవరావు ఆధ్వర్యంలో మహిళలకు రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.వి.నారాయణరావు, వైధేహి, నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమ కుమారి పాల్గొని మాట్లాడుతూ హిందువుల పండగైన సంక్రాంతి సంబరాలు ఏపిలో గణంగా నిర్వహిస్తారని అన్నారు. సంక్రాంతి పండగ అంటే తెలుగువారికి అత్యంత ప్రీతి అన్నారు. కొత్త అల్లుళ్ళతో, కొత్తపంటలతో, సాంప్రదాయ పోటీలతో ప్రతీ ఇళ్ళు కళకళలాడుతూ ఉంటుందని అన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి మాట్లాడుతూ సంక్రాంతి పండగ సంధర్భంగా ముగ్గులు పోటీలను నిర్వహించడం జరిగిందని అనంతరం వారికి బహుమతులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సాంప్రదాయ పోటీలను నిర్వహించడం చాలా ఆనందంగా వుందని అన్నారు. మొదటి విజేతకు రూ.1000, రెండవ విజేతకు రూ. 800, మూడవ విజేతకు రూ. 600ల చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు దంతేశ్వరి, రాజేశ్వరి, రమణ, భాస్కర్, సతీష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com